జెటార్ 35H.P.(హిందుస్థాన్)ట్రాక్టర్లు
దక్షుచేయుటలో పరిపూర్ణగాంచినవి. బరువు తక్కువలో అమర్చబడినవి. రోడ్ స్టాట్సునుండి డెలివరి ఇవ్వబడును.
ధర: రు 11,900/-(నమ్మియ, డెలివరి చార్జీలు అదనం)
డిస్ట్రిబ్యూటర్లు :- (కోస్తా, రాయ సీమ జిల్లాలకు)
పద్మజా కమర్షియల్ కార్పొరేషన్
(H.O.) రాజరాజేశ్వరీ పేట, విజయవాడ—2.
బ్రాంచీలు : నెల్లూరు, గుంటూరు మరియు కాకినాడ.

ఆంధ్రపత్రిక

తిరుపతివారి
పేకింబు లిలాస బిస్కోరి యిండస్ట్రీస్ వారి
రోజ్‌బ్రాండ్
చికోరి
వల్లప్పును వాడండి.

Regd. No. M. 1118 FOUNDER DESODHARAKA K. NAGESWARARAO సంపుటం 51 సంచిక 235
సోమవారం 30-11-1964 ★★★ THE ANDHRA PATRIKA 6 పుటలు : 8 పైసలు

రాజునుధిక్కరించామన్నమాటఅసత్యం: భూటాన్ మాజీప్రధాని దోర్జీప్రకటన

తాను ప్రస్తుతం యూరప్‌లో 3 నెలల సెలవుమీద వున్నట్లు వివరణ

భారత్‌తో సంబంధాలపై వ్యాఖ్యానం

లండన్, నవంబర్ 29 :

"రాజు అధికారాన్ని ధిక్కరించడంగాని, లేక ఆయన పట్ల భక్తిప్రపత్తులు ప్రదర్శించకపోవడంగాని ఎన్నడూ జరిగివుండలేదు" అని భూటాన్ తాత్కాలిక ప్రధానమంత్రిగా పనిచేసిన శ్రీ లెండుప్ దోర్జీ రాత్రి ఇక్కడ పేర్కొన్నారు.

ఒక వార్తాపత్రిక భూటాన్‌ను భారత రక్షణలోని రాజ్యంగా ఉదహరించిందంటూ, ఇది సరికాదనీ, భూటాన్ స్వతంత్ర సార్వభౌమాధికారంగల రాజ్యంగానే ఉంటుందనీ ఆయన నొక్కి చెప్పారు.

"తానప్పుడు మూడు మాసాల సెలవుమీద బరోపాకు వచ్చివున్నానని, రాజు ఎప్పుడు రమ్మంటే అప్పుడు వెళ్లటానికి సిద్ధంగా ఉన్నానని ఆయన చెప్పారు.

భూటాన్‌రాజు శ్రీ వాంగ్‌చుక్ స్విట్జర్లాండ్‌లో నవంబర్ 24 న వైద్య చికిత్స చేయించుకొని, దరిమిలా తనదేశానికివెళ్లి దేశపరిపాలనను స్వయంగా స్వీకరించారని.

శ్రీ దోర్జీ తన ప్రకటనలో యింకా యీ విధంగా తెలియజేశారు. "భూటాన్‌లోని యిటీవలి పరిణామాలపై బ్రిటిష్ పత్రికలు ప్రకటించిన కొన్నివ్యాఖ్యల వక్రమైన వార్తలను వివరీకరించదలచాను. భూటాన్ వార్తలు అవిూదేశాలకు దారితీసే పద్ధతిలో యిట్లా రచ్చకెక్కడం యిది మొదటిసారిజ్జదు. అదేశాన్ని దేశంయొక్క అంతర బాహిర వార్తాప్రసార సిద్ధాంత ప్రాథమిక స్వరూపాన్ని అవగతం చేసుకున్నవారు వాస్తవ పరిస్థితులు వదంతులు ఎంతమేరకు భంగాగందరగోళం ఆయేదీ అర్థంచేసుకుంటారు,

"ప్రణాళిక, అభివృద్ధి వ్యవహారాల ప్రధాన కార్యదర్శి పదవిని నేను నిర్వహిస్తున్నాను. రాజు జబ్బుపడి చికిత్సకోసం భూటాన్‌నుంచి పొరుగు దేశాలకు వచ్చినప్పుడు తాత్కాలిక ప్రధానమంత్రిగా నేను నియమింపబడ్డాను. రాజు యిప్పుడు భూటానుకు తిరిగి వెళ్లారు. శాంతి పునర్నిర్మాణ జరుగనున్నది.

నాకు తెలిసేకొద్దీ, రాజు అధికారాన్ని సవాలుచేయటం లేక ఆయనపట్ల భక్తి ప్రపత్తులను మాపకపోవటం అడుగక్కే ఏన్నడూలేదు.

"ఒక వార్తాపత్రిక భూటాన్‌ను భారత రక్షణలోని రాజ్యంగా ఉదహరించింది. ఇది సరికాదు. భూటాన్ స్వతంత్రమైన సార్వభౌమాధికారం గల రాజ్యంగానే ఉంటుంది.

భారతదేశంతో ఆదేశానికిగల సన్నిహిత సంబంధము, స్నేహము భూటాన్ అభివృద్ధి పథకాలకు భారతదేశం గట్టిప్రోత్సాహము ఇస్తుంది. వీటి అన్నిటినిబట్టి తన సార్వభౌమాధికారం అగ్గినట్లు భూటాన్ ఎన్నడూ భావించి ఉండలేదు. ఈ వ్యాఖ్యానాన్ని భారతదేశం సరిపెట్టి అమోదించిఉండటమే, ఆ రెండు ప్రభుత్వాల మధ్య స్నేహబంధాలకు ప్రతిపదికగాఉంది."

భారత రాజకీయోద్యోగికి రాజు ఆహ్వానం

గాంగ్టక్, నవంబర్ 28 : భూటాన్ రాజు భూటాన్ శాసనసభా సమావేశాన్ని డిశంబర్ 11 న పారోవద్ద ఏర్పాటుచేసినట్లు ఇక్కడ తెలియవచ్చింది.

సిక్కిం భూటాన్ల రాజకీయోద్యోగి శ్రీ అవతార్‌సింగుకు సాధ్యమైనంత త్వరగా భూటాన్‌కు రావలసివచ్చినగూడా రాజు ఆహ్వానించారు.

శ్రీ అవతార్‌సింగ్ త్వరలో భూటాన్‌కు బయలుదేరుతారని తెలుస్తున్నది.

ఇద్దరు చైనీయుల అరెస్టు

భూటాన్‌లోని యిద్దరు చైనీయులను గత కొద్దిరోజుల్లో నిర్బంధంలోకి తీసుకున్నట్లు యిక్కడికి అందిన వార్తనుబట్టి తెలియవచ్చింది. భూటాన్‌లో పరిస్థితి యిప్పుడు పూర్తిగా అదుపులోకి వచ్చినట్లు గూడ యీ వార్త పేర్కొన్నది.

ఇద్దరు సైన్యాధికారుల పరారి

కలకత్తాలోని భూటాన్ సహాయకార్యాలయం నిన్న జారీచేసిన ఒక ప్రకటన ప్రకారం రాజు, తన పోలీసుదళపు పోలీసు, బ్రిగేడియర్ గురుయూసోంగ్ స్థానే తన సర్వసైన్యాధిపతిగా విధులు మంచినట్లు తెలుస్తున్నది.

రాజు, దేశంలో లేనప్పుడు తమ కర్తవ్యాన్ని సక్రమంగా నిర్వహించకారణంగా, రాజు తిరిగి వచ్చినప్పుడు దండిస్తారనే భయంతో బ్రిగేడియర్‌తాంపీ, యింకో యిద్దరు అధికారులు మరోయిద్దరు పౌర ఉద్యోగులు భూటాన్ నుంచి పారిపోయినట్లు యీ ప్రకటన వెల్లడించింది.

భూటాన్‌లో ప్రశాంతత

కలకత్తా, నవంబరు 29 : కొద్దిరోజుల ఉద్రిక్తత పిమ్మట, మామూలు పరిస్థితి ఏర్పడి,భూటాన్‌కార్యాలయాలు యథాప్రకారం పనిసాగిస్తున్నాయని భూటాన్ ప్రభుత్వ ప్రతినిధి ఒకడు రాత్రి యిక్కడ తెలియజేశారు.

కొత్త అరెస్టులేవీ లేవనీ, భూటాన్ ప్రజలిప్పుడు ఏ బాధలూ లేవనీ ఆయన తెలిపారు.

కాశీలో రాష్ట్రపతి

వారణాసి, నవంబరు 29 : రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేటి ఉదయం ఢిల్లీనుండి ఇక్కడకు ఐ. ఏ. ఎస్. శిక్షణ కేంద్రానికి వచ్చారు.

అమెరికాకు అరబ్ రిపబ్లిక్ క్షమార్పణ

కైరో, నవంబర్ 29: క్రిందటి గురువారంనాడు యిక్కడి అమెరికన్ రాయబారి కార్యాలయంపై ఆఫ్రికన్ విద్యార్థులు దాడి జరిపినందుకు సంయుక్త అరబ్ రిపబ్లిక్ ప్రభుత్వం, అమెరికాకు క్షమార్పణ చెప్పుకున్నది. ఆ సంఘటనకు అరబ్ రిపబ్లిక్ తన గాఢ సంతాపాన్నిగూడా వ్యక్తం చేసింది.

లండన్‌కు గోరేబూత్ ప్రయాణం

న్యూఢిల్లీ, నవంబరు 29: బ్రిటిష్ హైకమీషనరు సర్ పాట్రిక్-బూత్ నేటి ఉదయం ఇక్కడనుండి విమానంలో లండన్ వెళ్ళారు. ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి లండన్ సందర్శించే సమయంలో అక్కడ ఉండే విమిత్తరి శ్రీ బూత్ అక్కడకువెళ్లారు. శ్రీ బూత్ తిరిగి డిశంబరు 10వ తేదీ రాత్రి భారతదేశం చేరుకుంటారు.

వాతావరణం

మద్రాస్, నవం 29: రాయలసీమలోకొన్ని చోట్ల బలత దిక్కుది ఆంధ్ర ప్రాంతములోవాతావరణం. పోర్ట్ బ్లెయిర్ అత్యల్పస్థాయి 9 సెంటిగ్రేడు డార్జిలింగ్ హైదరాబాద్‌లోనమోదు అయింది.

ఆంధ్రలో అనుకున్నంతధాన్యం మిగులు లేదు

అవిశ్వాసతీర్మానంపై చర్చలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ సుందరయ్య విమర్శ

'ప్రతి పనికీ కేంద్రంపై ఆధారపడడం మంచిది కాదు'

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 28 :

"ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రతిదానికి కేంద్రముమీద ఆధారపడుతోంది. గోదావరి ఆనకట్ట కొట్టుకొని పోతూవుంటే, దిక్కులేదు. కేంద్రం వప్పుకుంటే తప్ప గోదావరిపై వంతెనలేదు. రాష్ట్రప్రభుత్వము స్వేచ్ఛ మృగ్యమై పోతోంది. అధికారం నామమాత్రమై పోతోంది" అని అఖిలభారత కమ్యూనిస్టుపార్టీ (అతివాద) ప్రధాన కార్యదర్శి శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య నేడు రాష్ట్ర శాసనసభలో మంత్రి వర్గముపై ప్రతిపాదించబడిన అవిశ్వాస తీర్మానముపై జరిగిన చర్చలో పాల్గొంటూ విమర్శించారు.

శ్రీ సుందరయ్య ఇలా అన్నారు: "70 మంది తప్ప ప్రతిపక్షానికి బలం లేదు. విశ్వాసరాహిత్య తీర్మానము ఫలితము తెలుసు. మరి ఎందుకు విశ్వాసరాహిత్య తీర్మానము లేవాలని అనవచ్చు. స్వరాజ్యమువచ్చి 17 ఏళ్లు అయింది. ప్రభుత్వ విధానాలు అన్ని విఫలమైనాయి. ఇదే విధంగా నడిస్తే దేశం ఏమగును? కొత్త విధానాలు అమలుచేయ యత్నము చేస్తారా? ప్రభుత్వము అవలంబిస్తున్న విధానాలు బాగా లేవు. అది నచ్చచెప్పడమే మా ఉద్దేశ్యము. తిండిగింజలు అడిగితే పోలీసులు గుళ్లు ఇస్తున్నారు. గుత్త పెట్టుబడిదార్లు ఏవిధంగా చేయమంటే అవిధంగా ప్రభుత్వము చేస్తోంది. కేంద్ర ప్రభుత్వానికి లొంగిపోతోంది. ఇది మరింత విషమించకముందే ప్రభుత్వాన్ని మేల్కొల్పడము ఈ తీర్మానముద్వారా సంకల్పించాము."

"ఆహార వస్తువుల ధరలు పెరిగాయి. బెల్లం, మిర్చి, ముప్పగు వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ప్రభుత్వ వైఖరి చూస్తే ఒకప్రక్కన నిస్పృహ మరొక ప్రక్కన అసంతృప్తి ప్రజలలో కనిపిస్తోంది. ఏదో దొంగవ్యాపారస్థులవల్లనే ఈ ధర పెరిగిందనేమోలను మేము అంగీకరించము. కొద్దిలోటే వుంది అంటే వప్పుకోజాలము. 8 కోట్ల టన్నులకుపైగా ఆహారధాన్యాల వుత్పత్తిలేదు. ఇందులో ఎవిమిదవవంతు విత్తనాలకు వదలాలి. మిగతాదే పంచాలి. దీనిని పంచితే ఎల్లా వస్తుంది. 14 ఔన్సులు ఆహారధాన్యాలు 3 ఔన్సులు పప్పులు ఇస్తే (28 కాలరీలు కావాలి) అరకిలో తిండిగింజలు ఇచ్చినా వుత్పత్తి చాలదు. అదిగూడా ఇచ్చే స్థితిలోలేము. ఈ వాస్తవాన్ని గుర్తించాలి. గుర్తిస్తే ఏమిచేయాలి. కొంత దిగుమతి చేసుకుంటాము. 18 ఔన్సులైనా ఇవ్వడానికి ప్రభుత్వము బాధ్యత వుచ్చుకోవాలి. దేశమంతా పోషించేబాధ్యత మనదేగాదని అనుకుంటే సానుకూలపడదు. ఏటేట 7 లక్షల టన్నుల ధాన్యము రాష్ట్రమునుంచి ఎగుమతి చేస్తున్నామన్న సంగతి వింటూవుంటాము. మనది 70 లక్షల టన్నులకుమించి వుత్పత్తి లేదు. విత్తనాలకు తీసివేస్తే 60 లక్షల టన్నులకన్న మనరాష్ట్రములో లేదు. 60 లక్షల టన్నులు వుంటితే అరకిలో చొప్పున రాదు. మనప్రజకు పొట్టగొట్టి ఇతర రాష్ట్రాలకు పంపుతామని అనడము ఎల్లా?

'ఆంధ్రదేశములో మూడుకోట్ల 50 లక్షలమంది జనాభా వున్నారు. మన ఉత్పత్తి, బొటాబొటిగా సరిపోతుంది. బిహార్ బీహారు వేరే మిగిపోయిన్నే ఆంధ్రదేశముకన్న మిగిలి రాష్ట్రాలలో తలసరి వుత్పత్తి సమానముగా వుంటుంది ఆంధ్రదేశమునుమిగులు రాష్ట్రముగా గ్రహిస్తే ఇతరరాష్ట్రాలకు పంపిస్తే ఎల్లా? మనము, కర్ణాటకు పెట్టుకొని కేరళలో అన్నార్తులు అందోళనచేస్తే ఉరుకోవుండవచ్చునా? ఆలోచించు. లేనప్పుడు కొద్దిమాసాలు పంపండి. ఏదో కొంత నిల్వపెట్టుకొని అల్లరిగిరిగే చోటకు పంపిస్తామని ప్రభుత్వము అనుకుంటే అది అపోరసమస్య పరిష్కారము చేయడంగాదు. 7 లక్షల టన్నుల బియ్యం ఎలా పంపిస్తామని ఎల్లా చెప్పగలరు? ప్రజలకు నమ్మకము వుండకుండాలా? కేంద్రప్రభుత్వం ఏదో అదనపురాష్ట్రాలకు ఎకటివలె నిర్బంధాటు చేద్దామనుకుంటోంది. కొన్నిసట్టణాలకే రేషనింగ్ పెడదామని అనుకుంటే తన బాధ్యతను నిర్వహించినట్లుగాదు. పంటనగరాలు, కార్మికప్రాంతాలు తప్ప మిగతాచోట్ల బాధ్యత లేనట్టు వ్యవహరిస్తే ఎల్లా? గింజలు రూపాయిపెట్టినా దొరకడంలేదు. అయిదువేల జనాభాకు ఒక చౌకదుకాణం పెట్టాలి. డెల్టాప్రాంతాలవారు ఎల్లాగో బ్రతుకుతున్నారని అనుకోవచ్చు. ఇది మనిషిబ్రతుకుక్రింద లెక్కా? భారతదేశమంతటా కనీసము అరకిలో చొప్పున ప్రభుత్వము ఇవ్వ బాధ్యతవహించాలి. ఎక్కడ గొడవవస్తే అక్కడ పెడతామనేది ప్రజలకు తిండిపెట్టే విధానముగాదు. ఇది వరకు రేషనింగ్ పెడితే ఉద్యోగుల అవినీతి చూశాము. గనుక అందువల్ల కంట్రోళ్ళ జోలికి పోమంటే ఎల్లా? వేరే మార్గమేది? రేషనింగ్ పెట్టాలి. రైతులనుంచి కొనేటప్పుడు ప్రజలకు అమ్మేటప్పుడు రైతుకు వ్యాయమైన వరర ఇవ్వాలి. ప్రజకు చౌకధరకు ఇవ్వాలి. అఖిలపక్ష కమిటీవేసి అజమాయిషీ చేయించండి. అయిదుగురు లంచగొండులుగా వుంటారా? ఒక్కరైనా నీతిమంతులువుండరా? వారికిప్రభుత్వము లండగా వుండగా వుండాలి. ఈ యంత్రాంగము తప్ప వేరేమార్గములేదు.

'ఇక ధర ఎలావుండాలి? నిర్ణయించిన ధరము ఎల్లావున్నాయి. కృష్ణా, గుంటూరు పశ్చిమగోదావరిజిల్లాల్లో మహాసూర్యులో కేవల రైతులు బస్తాకు 25–26 రూపాయలుచేసి కళ్లంమీద అమ్ముకున్నారు. గ్రామసీమల్లో రూపాయికి రెండు కిలోలు దొరికాయి. జాన్ ఆఫరుతరువాత ధరలు పెరిగాయి. ద్రవ్యోల్బణంవుంది. ఒక్కసంవత్సరంలో నూటికి 20 చొప్పున పెరిగింది. తిండిగింజలు పెరుగలేదు. జనాభా పెరిగింది. నోట్లు విడుదల పెరిగింది. దానివల్ల పెట్టుబడిదార్లు మిల్లు యజమానులు లాభపడ యత్నించారు. ఆ 25–26 ఇస్తాం మాకు ఇవ్వండి అని మీరు అడిగారా? లేదు. మిర్లర్లతో ప్రభుత్వము వప్పందము చేసుకుంది. మూడులక్షలు బస్తా 22 చొప్పున మాకు అమ్మండి మిగిలింది మీ ఇష్టం అన్నారు. శ్రీ బలరామిరెడ్డి తల ఊపవచ్చు. చేసిన తప్పులివ్వా శాసనసభలో వప్పుకుంటారనే విశ్వాసము వాకులేదు. ధరలు పెరిగాయి. పెరగక ఏమిచేస్తాయి? 64–65 రూపాయలుపెట్టారు. నర్సాకులు ఏ ధరకైతే అమ్మారో చాలే మీదు సమీక్షిస్తారన్నారు. వాడలో 75 పైసలకుకూడా అమ్మారు. హైదరాబాద్‌కు పంపండి అనవచ్చు. పంపనివ్వండి. బెజవాడ వాళ్లకు — గ్రామస్థులకు అన్నంపెట్టాలిగదా? శ్రీకాకుళములో 8రూ అమ్ముతున్నారు. గుంటూరుల్లో ప్రాంతాల శేరు రూపాయి. సంత నూతలపాడుదగ్గర శేరు రూపాయిఅమ్ముతున్నాగం. ప్రభుత్వము తాము చెప్పిన ధరకు అమ్మించలేకపోతున్నారు. గ్రామాల్లో భూస్వాములు, పట్టణాల్లో టోకువర్తకులు మిల్లు యజమానులు చెప్పిన ధరలు ఇవ్వమనటమేగదా? 38 రూపాయలు రైతు దగ్గరనుంచి ధర, ఎసెంబ్లీ పాయంటు 39 అన్నారు. కనీసధర అని అనలేదు.

ముఖ్యమంత్రి : అది కనీసధర.

శ్రీ బలరామిరెడ్డి : 38 కనీస ధర, 39 గరిష్టధర అన్నారు.

శ్రీ సుందరయ్య : "పంట వెళ్ళిపోయాక మీ కార్పొరేషన్‌లువచ్చి ఏమి చేస్తాయి? జాన్ నుంచి పరిస్థితి విషమిస్తూవుంటే మీనమేషాలు లెఖపెట్టడంతప్ప ఏమిచేస్తున్నారు? బెజవాడలో 66 పైసలు కొత్తబియ్యం అమ్మారు. 60 పైసలకు అక్కడ అమ్మవచ్చు. రైతుకు ఇచ్చే హామీలేదు. హైదరాబాద్‌లో 70–71 వాడుకదారుకు ఇస్తామంటున్నారు. ప్రభుత్వం చేతిలో పరిస్థితిలేదు. కంట్రోలుధర 66వున్నా 75 కిలో అమ్ముతున్నారు.రూపాయిశేరు అమ్ముతున్నారు. ప్రజలు ఈ రకముగా ఎన్నాళ్లు కొనుక్కోగలరు. వారి ఆదాయాలు, జీతాలు పెంచడానికి ఏమిచేశారు. మీరు పెట్టినధర విపరీతము. అ ధరకూడా దొరకదు. కరవుభత్యం జీతాలు పెంచారు. ఏదో రు 5లు ఇచ్చారు. ధర పెరిగిన మోతాదులో భత్యము ఇచ్చారా? మద్రాసువన్న తక్కువ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వజీతాలు భత్యాలున్న మనవి తక్కువ. ఎదుపుకాళ్ళు ఏమిచేస్తారు. లంచగొండితనము లేకుండా చేస్తారా? న్యాయంగా చేయగలరా? 66 పైసలు కిలో మ్ముతూవుంటే 48 పైసలకు కేంద్రం కార్మికులకు బియ్యం ఇస్తామంటోంది. ఇదేదో పున్నదా అనవచ్చు. పుంటి గడుచుకే ఇస్తామన్నారు. ఓరూ అల్లా చేయండి. ఆలోచిస్తున్నారు కొంతకాలము పట్టిస్తారు. ఎలరు వారత సహించరు. మీరు కమ్యూనిస్టులను అరెస్టు చేయండవచ్చు. సుక్కెలు విరుగగొట్టవచ్చు. అంతటిలో ప్రజలను సంతృప్తిపరచగలరా? రు 200 లు లోపు వేతనం వచ్చేవారికి రూపాయికి తెండు శేర్లు ఇమ్మంటాం. దీనికి డబ్బు కేంద్ర ప్రభుత్వము, భూస్వాములు కోటీశ్వరులనుంచి లాగండి? 39 వేల గ్రామాల్లో మేముకేము. 2–3 వేల గ్రామాల్లో వున్నాము. అఖిలపక్ష సంఘాలు చేయండి. పేదలా కొట్టులు కాల్చారా? చేస్తారని కాల్చారా? మార్కాపురం గుంటకల్లులో ఏమి జరిగింది. ప్రజలకు ధాన్యంలేదు. బయలుకు పోలేరు. మంత్రి వెళ్లాక పోలీసు బందోబస్తుతో గుంతకల్లు నుంచి అపారధాన్యాలు పంపారని నాకు వచ్చిన వార్త.

సారనాథ్ మహాసభకు తుంకూ రహమాన్ సందేశం

కౌలాలంపూర్, నవంబరు 28 : "అధికారం, బలంకోసం ఘర్షణ సాగుతున్న ప్రపంచంలో ఆధ్యాత్మిక విలువలకు భౌతికవాదం నిరంతరం ఒక సవాలుగా తయారయింది. దీనిని ప్రార్థనతోను, విశ్వాసంతోను ఎదుర్కోవాలి. అప్పుడే మానవాళి ఐక్యతను శాంతిని, సౌభ్యాన్ని, సాధించగలదు" అని మలయాసియా ప్రధానమంత్రి శ్రీ తుంకూ అబ్దుల్ రహమాన్ రేపు సారనాథ్‌లో ప్రారంభం కానున్న ప్రపంచబౌద్ధుల 'సప్తమ' మహాసభకు పంపిన సందేశంలో నూచించారు.మానవుని ఆత్మశక్తిపట్ల విశ్వాసంగల వారి భావాలు, ఆశలకు ప్రమాదం లేగల దుష్టశక్తులు అణచివేత ప్రాముఖ్యాన్ని ఈ మహాసభ గుర్తించే వున్నదన్న ఆశను శ్రీ తుంకూ వ్యక్తం చేశారు.

నాగపూర్‌లో ఉపరాష్ట్రపతి

నాగపూర్, నవంబరు 29: ఉపరాష్ట్రపతి డాక్టర్ హుస్సేన్ నేటి ఉదయం ఐ. ఏ. ఎస్. ప్రత్యేకవిమానంలో బొంబాయినుండి ఇక్కడకు వచ్చారు.

ఆయన ఇక్కడ ఒక్కరోజు మాత్రం ఉంటారు.

విమానాశ్రయంలో ఆయనకు మహారాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ ఎస్. కె. వంఖెడే స్వాగతమిచ్చారు.

విమానాశ్రయంలో, విమానాశ్రయంనుండి రాజ్‌భవన్‌కు వెళ్లే త్రోవంతటా అనేకమంది ప్రజలు ఉపరాష్ట్రపతిని చూసి జయజయధ్వనాలుచేశారు.

సింహళ ప్రభుత్వంపై బౌద్ధుల ఆగ్రహం

కొలంబో, నవంబరు 29: ప్రభుత్వ పత్రికలను నిషేధించేయాలని పట్టుబడితే, బౌద్ధ అర్చకులను అవమానపరచటం కొనసాగిస్తే సింహళ ప్రధాని, మంత్రులను వెలివేసి వారికి ఎటువంటి సహాయం చేయకుండా ఉండాలని బౌద్ధ సన్యాసులు, ప్రజలు నిన్న సాయంత్రం ఇక్కడ ఒకమూక ఉమ్మడి సమావేశాన్ని జరిపి మహాసంఘ (బౌద్ధ అర్చకులు)కు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ప్రధానిని, ఇతర మంత్రులను ఏ దేవాలయాలకు ఆహ్వానించరాదని, వారి చర్యలకు సంఘం సాయపడరాదని వారు తమ తీర్మానంలో పేర్కొన్నారు.

ఈ పనులద్వారా ప్రభుత్వానికి వ్యతిరేకంగా (ప్రజాభిప్రాయాన్ని తీర్చియాలని, వచ్చే సర్వ ఎన్నికలలో ఈ ప్రభుత్వాన్ని పడద్రోయాలని తీర్మానం కోరింది.

ఇటీవలి సంవత్సరాలలో కోలంబోలోచిక్కులు ఇంత ఎక్కువ సంఖ్యలో ఎన్నడూ సమావేశం కాలేదని స్థానిక వార్తాపత్రికలు వ్రాశాయి.

(ప్రభుత్వం పత్రికలకు సంబంధించిన రెండు బిల్లులను వెంటనే ఉపసంహరించాలని కూడా ఈ సమావేశం కోరింది. ఈ ప్రభుత్వానికి సాయపడేవారిని ప్రజలు తెగనాడాలని మరొక తీర్మానం కోరింది.

సభలో ఉపన్యసించిన ఒక బౌద్ధసన్యాసి తాము కన జీవితాన్నిత్యాగంచేయటానికి సిద్ధంగా ఉన్నామని, ప్రభుత్వం పత్రికలపై నిర్బంధం తీసుకుంటే తామ నిర్బంధించుకుని మరణిస్తామని అన్నారు.

1980 లోగా అనేక తీవ్రక్షామాలు

ఆహారోత్పత్తిని వృద్ధిచేసితీరాలని శ్రీ సేన్ హితవు

బొంబాయి, నవంబరు 29 : వ్యవసాయోత్పత్తి శక్తిని పెంచటానికి అభివృద్ధిపెందుతున్న జోశాలు తీవ్రమైన చర్యలను తీసుకుంటేనేతప్ప, 1980 లోగా ప్రపంచంలోని కొన్నిభాగాలలో పెద్దఎత్తున కాటకాలు తప్పవని, ఈ హెచ్చరికలను అదుపులో ఉంచటం సాధ్యంకాక పోవచ్చుననీ ప్రపంచ ఆహార సంస్థ డైరక్టరు జనరల్ డాక్టర్ బి. ఆర్. సేన్ నేడు హెచ్చరిక చేశారు.

ఇక్కడ జరుగుతున్న అంతర్జాతీయ యూరిస్టిక్ కాంగ్రెసు ఆధ్వర్యంలో 'ఆకలిబాధనుండి విముక్తి' పై ప్రత్యేక సమావేశం జరిగింది. అందులో ప్రసంగిస్తూ ఆయన ఆర్థికాభివృద్ధి లో వ్యవసాయరంగానికున్న క్లిష్టమైనపాత్రను గుర్తించలేకపోవటం అనేక చోట్ల పలు చిక్కులకు, నిరాశకు దారితీసిందని చెప్పారు. అందుకు భారత్‌ను ఆయన ఉదాహరణగా పేర్కొన్నారు.

జనాభా పెరుగుదలను అరికట్టడానికి సత్వరం ప్రాధాన్యత నివ్వాలని ఆయన చెప్పారు.

వ్యవసాయోత్పత్తి పెంచే మంచిపద్ధతి ఎకరా ఉత్పత్తిని పెంచే ప్రయత్నాలపై దృష్టిని కేంద్రీకరించటం అని ఆయన నూగించారు.

అభివృద్ధి చెందినరాజ్యాలు అభివృద్ధి చెందుతున్న వాటికిస్తున్న సహాయంఅవసరాలకు వాటినంతగా లేదని, మరొక చిక్కు ప్రాథమిక ఉత్పత్తిదేశాలు నష్టదాయకమైన షరతులపైన వ్యాపారం చేయవలసిరావటం అని, అందువల్ల అవి విదేశీద్రవ్యాన్ని తగినంతగా సంపాదించలేకపోతున్నాయని ఆయన తెల్పారు. ఈ పరిస్థితి చిక్కుపడ్డటానికి సమితి ఉద్యోగంలో ఒక యంత్రాంగం ఏర్పాటు చేయబడుతున్నదని, కాని అది చాలదని, అభివృద్ధిపొందిన దేశాలు స్వల్పకాలికమైన త్యాగాలుచేసే, చివరకు అందరి సౌభాగ్య సంపదలు పెరుగుతాయని ఆయన నిశ్చయించారు.

ఎరువులను ఉపయోగించటం, భూసారాన్ని పెంచటం, విశిష్టంగా పనిచేసే పనిముట్లు, యంత్రాలను ఉపయోగించటం, మొక్కలకు వచ్చే జబ్బులను అదుపులో పెట్టటం వంటి చర్యలద్వారా ఎకరా ఉత్పత్తిని పెంచవచ్చునని ఆయన నూచించారు.

అభివృద్ధిచెందుతున్న వివిధ దేశాలలో ఆకలిబాధనుండి విముక్తి, కల్గించే ఉద్యమ సంఘాలకు అధికార ప్రాతినిధ్య సంస్థల సహాయసహకారాలు అవసరమని, అని జాతీయాభివృద్ధి ప్రణాళికల క్రిందికి వచ్చేట్లు ఆకలిని తీర్చడానికి ఉద్దేశించిన ప్రాజెక్టులను నిర్వహించటం అవసరమని డాక్టర్ సేన్ నూచించారు.

ప్రపంచ క్రైస్తవ సభ ప్రారంభోత్సవవిశేషాలు

భారత జాతీయగీతాలాపనతో ప్రారంభం

బొంబాయి, నవంబరు 28 : అన్నిమతాలవారు. అన్నిఖండాల నుండివచ్చిన సుమారు 1 50,000 మంది సమక్షంలో నేడు దక్షిణ బొంబాయిలో మైదానంలో నిర్మించబడిన అరుబయట కేథెడల్ వద్ద కార్డినల్ అగాజియానియన్ తొమ్మిది రోజులు జరిగే అంతర్జాతీయ యుతారిస్టు కాంగ్రెసుకు ప్రారంభోత్సవం జరిపారు.

ఉరూప్పోప్, కేథలిక్కుచర్చి నాయకులు త్రిభుజాకారంలోఉన్న పెద్ద పీఠ వద్దకు మెట్లెక్కి వెళ్ళగానే భారత జాతీయ గీతాలాపనలో సభ ప్రారంభమైంది.

కార్డినల్ అగాజియానియన్ మాట్లాడుతూ భారతదేశంలో కేథలిక్కుజనాభా ఎక్కువగా లేనప్పటికి ఈ సభ మొదటిసారిగా ఈ దేశంలో జరుగుతున్నదని, భారతదేశం ఆధ్యాత్మికచింతనకలది, గౌరవభావం కలదని, లోటి మనుష్యులసంఖ్య లభింపచేయలేనటువంటి ఆదరణను భారతదేశం అందచేయగలదనే భావాన్ని వ్యక్తంచేశారు.

సభాధ్యక్షుడు కార్డినల్ గ్రేషియస్ అయినను అహ్వానించారు. మహారాష్ట్ర గవర్నరు డాక్టర్ పి. వి. చెరియన్. చర్చి తాలూకు ప్రముఖులు ఈ విశిష్టయొక్క ప్రాధాన్యతను గూర్చి మాట్లాడారు.

ఉపన్యాసాలు పూర్తయ్యాక పవిత్రమైన రొట్టెను పీఠంపై ఉంచారు. కార్డినల్ గ్రేషియస్ తొలి ఆశీర్వచనం పల్కారు. సభలు జరిగినన్నాళ్ళు ఈ పవిత్రమైన రొట్టెను సభాస్థలంలో ప్రత్యేకంగా నిర్మింపబడిన స్థలంలో ఉంచుతారు.

పోప్ బుధవారంనాడు బొంబాయి చేరుకుంటారు. వారివెంట 14 మంది సభ్యులు పోప్ ఉన్నతస్థాయి ప్రతినిధివర్గం వచ్చారు. వారిలో కార్డినల్ పీటర్‌కాగ్నాని, కార్డినల్ టిస్సెరాంట్, పోప్ సలహాదారు ఆర్చిబిషప్ డెల్—అక్వా ఆర్చిబిషప్ ఢంటో, ప్రొఫెసర్ మంజినీ ప్రభృతులు ఉన్నారు.

పవిత్రమైన కప్పు పోప్‌పాల్ కానుక

పోపుపాల్ మురాలస్టు కాంగ్రెసుకు 'మాస్' తాలూకు ద్రాక్షసారాన్ని పోయుటకు పవిత్రమైన కప్పు నొకదానిని బహూకరించారు. ఈ విషయాన్ని కార్డినల్ గ్రేషియస్ సభలో ప్రకటించారు. ఈ సభలో పోప్‌యిచ్చిన ఈ కానుకను ఉపయోగిస్తారు. తర్వాత అది బొంబాయి డయోసెస్‌కు బహూకరింపబడుతుంది.

పోప్ ఆరవపాల్ భారత ప్రజలకు బహూకరించిన 2,084 టన్నుల గోధుమలతో నిన్న బొంబాయి నౌకాశ్రయాన్ని చేరుకొన్న అమెరికా నౌక 'స్నీల్ నాయోకర్' నేడు అలెగ్జాండ్రా డాక్‌ల్లో ప్రవేశించింది.

ఈ నౌకను నిన్న రాత్రే డాక్‌లోకి చేర్చవలసి ఉండెను కాని ఇంజనులో ఏదో చిక్కు ఏర్పడిగందున దానిని తిరిగి నిటిప్రవాహంలోకి పంపారు.

కార్డినల్ గ్రేషియస్ బరఘున ఇరవై కేంద్రప్రాతీయ లహార కమీషనరు కార్యాలయంవారు ఈ గోధుమలను స్వీకరించారు. కార్డినల్ గ్రేషియస్ ఆదేశానుసారం ఈ గోధుమల పంపిణీ జరుగుతుంది.

అరబ్ రిపబ్లిక్ భారీ ఆనకట్టపనుల మంత్రి శ్రీ సిద్ధికిసోలిమన్ ఈనెల 26-న న్యూఢిల్లీలో ఉపరాష్ట్రపతి శ్రీ జాకీర్ హుస్సేన్‌ను కలుసుకున్నారు.

ఏజంట్లు కావలెను

పండీ అల్లిక వస్త్రములు, శాల్వలకు అర్డర్లు పొందుటకై పార్టు టైమ్ ఏజెంట్లు కావలెను. ఉచిత శాంపిల్సుకు వ్రాయండి: Nandi Knitting Works, Phagwara-9.

పబ్లిక్ నోటీసు

13-6-62 తేదీన నేను వ్రాయించినట్లు చెప్పే సెటిలుమెంటు పత్రం అసలుకుఁరాలేదు. నేను 26-8-62తేదీన వ్రాయించి రిజిష్టరు చేసిన రద్దు దస్తావేజుద్వారా అది రద్దుకాబడినది. నాభర్త రేటు వెంకన్న వెంకయ్యగారి తాలూకు యానపట్టు ఎస్టేటు నా అధీనంలోనే వున్నది. అందు ఓరుగంటి కృష్ణమూర్తికి ఎలాంటి సుభవహక్కులులేవు.26-8-64న ఓరుగంటి కృష్ణమూర్తి చేసిన ప్రకటనకు జవాబుగా ఈ విషయం ప్రకటించడమైనది. ఈ విధాని వెలమకన్ని వెంకటసుబ్బమ్మ

ఎన్. లక్ష్మీనారాయణ, అడ్వకేటు, కరీంనగరం.

డిప్యూటీ సాల్టు కమిషనరు వారి కార్యాలయము, మద్రాసు - 17

నెంగర్నాట్టు జిల్లా, సైదాపేట తాలూకా, కోవిలాంగ్ సాల్టు ఫ్యాక్టరీకి తయ్యూరు గ్రామము సర్వే నెం. 1402 తాలూకు సుమారు 1000 యకరముల ఆవరణములో సుమారు 20 సంవత్సరముల కాలము, పంటలకు వాడే సాధారణ ఉప్పు మరియు దానికి సంబంధించిన అందులోనుండి తయారయ్యే యితర పదార్థములను తయారుచేసికొనే హక్కును యిజారాకు విడుదల చేయుటకై 16-12-1964 తేదీ మ॥ 3 గంటలవరకు సీలువేసిన టెండర్లను, డిప్యూటీ సాల్టు కమిషనరు, నెం. 94, జి. ఎన్. చెట్టి రోడ్, మద్రాసు-17 వారికి కోరబడుచున్నవి. టెండర్లను సీలువేయబడిన కవర్లలో పంపుచూ, సదరు కవర్లు మీద 'కోవలంగ్ ఉప్పు ఫ్యాక్టరీకి తయ్యూరు గ్రామములో గల భూములయందు ఉప్పు తయారు చేసికొను హక్కునకై టెండరు' అని వ్రాసి పంపవలెను. టెండర్లు అదే రోజు సా॥ 4 గంటలకు అప్పుడు హాజరైయున్న టెండరర్ల యెదుట తెరువబడును. వేలము షరతులు, యితర వివరములు కావలసినవారు అన్నైంటు సాల్టు కమిషనరు, కాకినాడ, సూపరింటెండెంట్ ఆఫ్ సాల్టు, మద్రాసు సర్కిలు, మద్రాసు-21., ఫ్యాక్టరీ ఆఫీసర్, కోవిలంగ్ సాల్టు ఫ్యాక్టరీ, కేంబాక్కం పోస్టు, చెంగల్పట్టు జిల్లా, వారికి వ్రాసి పొందవచ్చును.

DA-22(125)/64

తంతి - తపాలా శాఖ

ఆంధ్ర సర్కిల్

ఆంధ్ర సర్కిల్ పి & టి డిపార్టుమెంటులో ఇంజనీరింగ్ సూపర్‌వైజర్సు మరియు రిపీటర్ స్టేషన్ అసిస్టెంట్ల ఉద్యోగమునందు నియమింపబడుటకు యెన్నిక జరుప తీర్మానింపబడినది. ఇంజనీరింగ్ సూపర్‌వైజర్ల స్కేలు రు. 180-10-290-ఇబి-15-380. రిపీటర్ స్టేషన్ అసిస్టెంటు జీతము స్కేలు రు. 150-5-160-8-240-ఇబి-8-320-10-400. పై ఉద్యోగములకు యెన్నిక ఇండియన్ యూనివర్శిటీలో డిప్లమాందైనను ఇంటర్మీడియేట్ పరీక్షయందు పొందిన మార్కులు, లేక దానికి సమానమైన పరీక్షయందు పొందిన మార్కులు ఆధారముగా చేయబడును.

వయస్సు : 1964 జనవరి 1 వ తేదీ నాటికి కనీసము 18 సం॥లు వచ్చియుండి, 24సం॥లకు లోపుగా వుండవలెను. షెడ్యూల్డు కులములు/తెగల అభ్యర్థులకు వారి వయోపరిమితి 5 యేండ్లవరకు పొడిగింపబడును. కాంటికీలకు, లేక మాజీ ఫ్రెంచి స్థావరము, లేక అండమాన్ మరియు నికోబారు దీవుల వీనాను లకుకూడ వయోపరిమితి సడలింపబడును.

విద్యార్హతలు : అభ్యర్థులు భారతదేశములోని ఒక యూనివర్శిటీనుండి ఇంటర్మీడియట్ పరీక్షకాని లేక మూడు సంవత్సరముల డిగ్రీ కోర్సు మొదటి సంవత్సరముగాని లేక సమాన పరీక్షనుగాని పాసయియుండి లెక్కలు మరియు ఫిజిక్సులలో ఒక్కొక్కదానిలో 40%కు తక్కువలేకుండ మార్కులు పొందియుండవలెను. లేక డెక్నికల్ డిప్లమాలో నిర్దేశింపబడినట్లు ఇంజనీరింగునందు డిప్లమా కలిగియుండవలెను. అభ్యర్థి మెట్రిక్యులేషనుగాని లేక దానికి పై పరీక్షనుగాని, హిందీ, సంస్కృతము, తెలుగు, ఉర్దూ, తమిళము, మళయాళము, కన్నడములలో ఒకదానిలో పాసయియుండవలెను.

ఖాళీలు : ఆంధ్ర సర్కిల్‌కు:

ఇంజనీరింగు సూపర్‌వైజర్స్: 15 (5 ఖాళీలు షెడ్యూలు కులములకు, 2 షెడ్యూలు తెగలకు కేటాయించబడినవి)

రిపీటర్ స్టేషన్ అసిస్టెంట్స్: 40 (12 ఖాళీలు షెడ్యూల్డు కులములకు, 4 ఖాళీలు షెడ్యూల్డు తెగలకు కేటాయించబడినవి.)

టెక్నికల్ & డెవలప్‌మెంటు సర్కిల్:

ఇంజనీరింగ్ సూపర్‌వైజర్స్: 9 (3 ఖాళీలు షెడ్యూల్డు కులములకు, 1 ఖాళీ షెడ్యూల్డు తెగలకు కేటాయించబడి వి) టి & డి సర్కిల్‌కు ఎన్నికచేయబడిన ఇంజనీరింగ్ సూపర్‌వైజర్లకు ఉచిత క్వార్టర్లు కాని లేక ఇంటి బద్దె అలవెన్సుగాని చెల్లింపబడును.

అవసరమైన దాఖలాలతోపాటు తమ దరఖాస్తులను31-12-1964తేదీలోగా తమకు దగ్గరగాగల ఎంప్లాయ్‌మెంటు ఎక్స్ఛేంజీలో దాఖలుచేయవలెను. ప్రభుత్వ సిబ్బందిగా నున్నవారు తమ అధికారులద్వారా ఈక్రింద తెలిపిన కార్యాలయములకు 31-12-1964 లోగా దరఖాస్తులు పంపవలెయును. దరఖాస్తు ఫారములకు 50 పైసలకు స్టాంపేయబడిన పోస్టలు అర్డరుద్వారా పోస్టుమాస్టర్ జనరల్, ఆంధ్ర సర్కిల్, హైదరాబాదు వారికి హైదరాబాదు జి. పి. ఓ. లో చెల్లింపదగునట్లు పంపి పొందవచ్చును. ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజీలో రిజిస్టరు కాబడిన అభ్యర్థులు దరఖాస్తు ఫారమును ఆ యా ఎక్స్ఛేంజీలనుండి ఉచితముగ పొందవచ్చును.

DA-6(461)/64

గ్రంథము

సూక్తిముక్తావళి (నీతులు, ధర్మములు)
సంకలన : మహీధర జగన్మోహనరావు. సంస్కృతంనుండి ఎంచికూర్చిన 1250 శ్లోకములు తెలుగు తాత్పర్యంతో. వెల: రు. 6-50.
తాళపత్రం ప్రచురణలు, సత్తిరామేశ్వరం (పయా) పెనుమంట్ర, (వ. గోదావరి.)

ఆంధ్రా బి. ఇ. ఫలితాలు

వాల్తేరు, నవం 23 : ఆంధ్ర విశ్వవిద్యాలయం వారు 1964 సెప్టెంబరు, అక్టోబరు మాసాలలో జరిపిన క్రింది పరీక్షలలో ఉత్తీర్ణులైనవారి నంబర్ల వివరాలు.

బి. ఇ. I

(ఇంటిగ్రేటెడ్)

మొత్తం పరీక్షలో : 65మందిలు 59.

థియరీ

ఇంగ్లీషు 1. :— 3 8 11 28 43 45 48 53 75 మరియు 86.

మేథమేటిక్సు 1. :— 3 8 19 30 35 36 39 41 42 43 48 49 53 మరియు 54.

మేథమేటిక్సు 2. :— 3 8 11 18 23 30 31 34 35 36 43 45 50 52 53 54 72 74 76 మరియు 83.

ఫిజిక్సు 1. :— 3 8 11 17 20 21 22 30 31 33 35 36 39 43 46 53 మరియు 54.

కెమిస్ట్రీ 1. :— 8 24 33 53 54 64 79 మరియు 87.

జామెట్రికల్ డ్రాయింగ్ :— 3 8 11 25 26 27 29 30 34 37 40 44 47 54 65 67 68 75 82 84 మరియు 85.

ఇంజనీరింగ్ మెటీరియల్స్, బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ :— 11 64 73 మరియు 88

ప్రాక్టికల్

ఫిజిక్సు 1. :— 3 8 11 16 38 51 54 మరియు 74.

కెమిస్ట్రీ 1. :— 3 8 11 54 63 66 71 76 77 మరియు 79.

వర్క్సు షాప్ 1. :— 3 8 11 54 78 80 మరియు 84.

60 70 నంబర్లుగల అభ్యర్థుల ఫలితాలు తరువాత ప్రకటించ బడును.

బి. ఇ. II

(ఇంటిగ్రేటెడ్)

మొత్తం పరీక్షలో : లేరు.

థియరీ

ఇంగ్లీషు 2. :— 96 101 102 111 122 126 127 128 మరియు 130.

మేథమేటిక్సు 3:— 98 99 103 13 15 24 26 28 30 45 48 51 56 59 61 63 67 70 72 73 82 86 మరియు 87.

మేథమేటిక్సు 4:— 95 102 5 9 16 18 23 26 27 38 45 46 59 60 61 62 63 87 మరియు 95.

ఫిజిక్సు 2. :— 93 96 97 110 12 18 19 20 28 41 43 45 46 47 48 49 56 57 61 63 64 86 మరియు 87.

కెమిస్ట్రీ 2. :— 93 96 103 12 20 23 26 28 30 46 51 56 64 68 మరియు 86.

మెషిన్ డ్రాయింగ్:— 93 94 96 104 21 23 26 27 28 38 45 47 48 50 మరియు 60.

సర్వేయింగ్ 1. : 93 113 26 27 28 46 మరియు 69.

స్ట్రెంగ్త్ ఆఫ్ మెటీరియల్స్ మరియు గ్రాఫిక్ స్టాటిక్స్ : 93 95 96 98 101 102 103 104 108 110 112 113 126 127 128 135 148 150 151 156 మరియు 160.

ఎలిమెంట్స్ ఆఫ్ మెకానికల్ ఇంజనీరింగ్ 93 94 98 102 04 10 26 27 28 30 35 51 82 మరియు 86.

ఎలిమెంట్స్ ఆఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్: 93 103 12 14 20 23 28 30 31 35 40 45 48 50 56 58 63 66 72 80 మరియు 95.

ప్రాక్టికల్

ఫిజిక్సు 2. : 106 13 17 26 27 28 30 35 38 45 48 50 55 56 60 64 72 77 82 87 మరియు91.

కెమిస్ట్రీ 2. : 93 126 27 28 32 36 37 44 52 53 54 59 71 83 89 మరియు 92.

సర్వేయింగ్ 1. : 93 94 95 98 100 07 18 21 25 26 27 28 33 34 35 36 38 39 42 45 46 47 56 59 62 64 65 71 72 74 75 76 78 79 80 84 85 88 90 93 96 97 మరియు98

వర్క్ షాపు ప్రాక్టీస్ 2. : 93 126 27 28 మరియు 47.

బి. ఇ. III

(ఇంటిగ్రేటెడ్—సివిల్ ఇంజనీరింగ్).

మొత్తం పరీక్ష : అభ్యర్థులు లేరు.

థియరీ

మేథమేటిక్స్ 5. : 201 మాత్రం

ఎలక్ట్రికల్ టెక్నాలజీ : 200మరియు. 202.

మెకానికల్ టెక్నాలజీ : 199 మాత్రం.

ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్

మొత్తం పరీక్ష : లేరు

ఎకనమిక్స్ : 210 మాత్రం.

మేథమేటిక్స్ 5. : 212 మరియు13.

మేథమేటిక్స్ 6. : 212 మాత్రం.

ఫిజిక్స్ 3. : లేరు.

స్ట్రెంగ్త్ ఆఫ్ మెటీరియల్స్, థియరీ ఆఫ్ స్ట్రక్చర్స్ : 213 మాత్రం.

ఫ్లూయిడ్ మెకానిక్స్ : 207 09 10 12 మరియు 13.

మెకానికల్ టెక్నాలజీ : 212 మాత్రం.

ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ : 204 7 10 12 మరియు 13

ప్రాక్టికల్

స్ట్రెంగ్త్ ఆఫ్ మెటీరియల్స్ ఫ్లూయిడ్ మెకానిక్స్: 20b 6 మరియు 10.

ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ : 205 8 11 మరియు 12.

మెకానికల్ టెక్నాలజీ : లేరు.

వర్క్ షాప్ 3. : లేరు.

మెకానికల్ ఇంజనీరింగ్

మొత్తంపరీక్ష : అభ్యర్థులు లేరు.

థియరీ

ఎకనమిక్స్ : 221 మాత్రం.

మేథమేటిక్స్ 5.: 221 2మరియు27

మేథమేటిక్స్ 6.: 221 2మరియు27.

ఫిజిక్స్ 3. : 218 మాత్రం.

స్ట్రెంగ్త్ ఆఫ్ మెటీరియల్స్, థియరీ ఆఫ్ స్ట్రక్చర్స్ : 220 2 మరియు 27.

ఫ్లూయిడ్ మెకానిక్స్ : 214—ఎ 15 16 20 24 26 27 28 మరియు 30.

ఎలక్ట్రికల్ మెషినరీ : 214 20 21 22 25 27 28 మరియు 29.

మెషిన్ డ్రాయింగ్ : 215 మరియు 32.

ప్రాక్టికల్స్

స్ట్రెంగ్త్ ఆఫ్ మెటీరియల్స్, ఫ్లూయిడ్ మెకానిక్స్ : 214—ఎ 17 19 20 మరియు 27.

ఎలక్ట్రికల్ మెషినరీ: 225 26మరియు31.

టెలీకమ్యూనికేషన్ ఇంజనీరింగ్

మొత్తం పరీక్ష : లేరు.

థియరీ

ఎకనమిక్స్ 236 మాత్రం.

మేథమేటిక్స్ 5. : 241 మాత్రం.

మేథమేటిక్స్ 6 : 233 36 మరియు 41.

ఫిజిక్స్ 3 : 238 మరియు 36.

స్ట్రెంగ్త్ ఆఫ్ మెటీరియల్స్, థియరీ ఆఫ్ స్ట్రక్చర్స్ 2 : 240 మాత్రం

ఎలెక్ట్రానిక్ ఇంజనీరింగ్ 1 : 233 36 37 39 మరియు 41.

మెకానికల్ టెక్నాలజీ : 241 మాత్రం.

ఎలక్ట్రికల్ మెషినరీ : 236 మరియు 238.

ప్రాక్టికల్స్

స్ట్రెంగ్త్ ఆఫ్ మెటీరియల్స్ : 233 మరియు 236.

ఎలక్ట్రికల్ మెషినరీ : 233 మరియు 236.

ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్ : 233 36 మరియు 37.

వర్క్‌షాపు ప్రాక్టీసు 3 : 233 మరియు 236.

జర్నల్: ఎం. ఎస్. సి. డిగ్రీ

120 21 22 23 24 25 26 27 29 30 31 32 33 34 35 36 37 38 39 40 41 42 మరియు 43.

ఎం. ఎస్‌సి. (టెక్) డిగ్రీ

344 46 50 51 52 53 54 55 59 60 మరియు 61.

రాజధాని వార్తలు

శాసనసభ - న్యాయశాఖ సంబంధాలు

సభాపతి వివరణ: వావిలాల తీర్మానం త్రోసివేత

హైదరాబాదు, నవంబరు 27 : న్యాయశాసన నిర్మాణశాఖల హక్కులగురించి చేర్చేరుగా పరిశీలనచేయడం గురించి సుప్రీంకోర్టు అభిప్రాయాలను పొందడం ప్రతి శాసనసభకు వాంఛనీయం కాదని సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేడు శాసనసభలో చెప్పారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ఇటీవల సుప్రీంకోర్టు వెల్లడించిన అభిప్రాయాలను సభవారిదృష్టికి తేదలుచుస్తూ ప్రతిపాదించే తీర్మానాన్ని సభాపతి త్రోసిపుచ్చుతూ అలా అన్నారు. బొంబాయిలో జనవరి మొటవారంలో శాసనసభాపతుల సమావేశం జరుగుతుందని వారు ఈ విషయం చర్చించగలరని వివరించారు. అంతవరకు ప్రజల అభిప్రాయాలను గమనిస్తూ వుండడం మంచిదని సూచించారు. ఆ సమావేశంలో చేసే నిర్ణయం ఈ సమస్యను పూర్తిగా పరిష్కరించగలదని ఆశిస్తున్నామన్నారు.

అంతకుముందు న్యాయశాఖామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు మాట్లాడుతూ ఈ విషయమై ఏ శాసనసభకూడా స్వతంత్రించి తన అభిప్రాయం వ్యక్తపరచరాదని, అన్ని శాసనసభలు, పార్లమెంటు, సమిష్టి అభిప్రాయాన్ని ప్రకటించడం సముచితమని అన్నారు.

ఆ స్ట్రక్చర్స్ : 213 మాత్రం.

ఫ్లూయిడ్ మెకానిక్స్ : 207 09 10 12 మరియు 13.

మెకానికల్ టెక్నాలజీ : 212 మాత్రం.

ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ : 204 7 10 12 మరియు 13

ప్రాక్టికల్

స్ట్రెంగ్త్ ఆఫ్ మెటీరియల్స్ ఫ్లూయిడ్ మెకానిక్స్: 20b 6 మరియు 10.

ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ : 205 8 11 మరియు 12.

మెకానికల్ టెక్నాలజీ : లేరు.

వర్క్ షాప్ 3. : లేరు.

మెకానికల్ ఇంజనీరింగ్

మొత్తంపరీక్ష : అభ్యర్థులు లేరు.

థియరీ

ఎకనమిక్స్ : 221 మాత్రం.

మేథమేటిక్స్ 5.: 221 2మరియు27

మేథమేటిక్స్ 6.: 221 2మరియు27.

ఫిజిక్స్ 3. : 218 మాత్రం.

స్ట్రెంగ్త్ ఆఫ్ మెటీరియల్స్, థియరీ ఆఫ్ స్ట్రక్చర్స్ : 220 2 మరియు 27.

ఫ్లూయిడ్ మెకానిక్స్ : 214—ఎ 15 16 20 24 26 27 28 మరియు 30.

ఎలక్ట్రికల్ మెషినరీ : 214 20 21 22 25 27 28 మరియు 29.

మెషిన్ డ్రాయింగ్ : 215 మరియు 32.

ప్రాక్టికల్స్

స్ట్రెంగ్త్ ఆఫ్ మెటీరియల్స్ : 233 మరియు 236.

ఎలక్ట్రికల్ మెషినరీ : 233 మరియు 236.

ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్ : 233 36 మరియు 37.

వర్క్‌షాపు ప్రాక్టీసు 3 : 233 మరియు 236.

జర్నల్: ఎం. ఎస్. సి. డిగ్రీ

120 21 22 23 24 25 26 27 29 30 31 32 33 34 35 36 37 38 39 40 41 42 మరియు 43.

ఎం. ఎస్‌సి. (టెక్) డిగ్రీ

344 46 50 51 52 53 54 55 59 60 మరియు 61.

భూమి స్వాధీనబిల్లుకు ఆక్షేపణలు

సభాపతి నిర్ణయం

హైదరాబాద్, నవంబరు 27 : భూమి స్వాధీన (గనుల) బిల్లుకు ప్రతిపక్షమువారి ఆక్షేపణలపై నిర్ణయమిస్తూ సరిశ్రమల మంత్రి బిల్లును ప్రతిపాదించవచ్చని సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నిర్ణయించారు.

ఇల్లాంటి శాసనము తెలంగాణాలో లేదందున రాష్ట్రంలో ఇతరప్రాంతాలలో అమల్లో వున్న శాసనమును ఈ బిల్లుద్వారా తెలంగాణాకు సరిపరచేయదలచారని. ఆంధ్రప్రదేశ్, (తెలంగాణా ప్రాంత)లాండ్ రెవిన్యూచట్టం 63 శకన్‌కు దీనికి సంబంధములేదని సభాపతి చెప్పారు. ఇక ఈ బిల్లు ప్రత్యేకముగా గనులకు సంబంధించినందున సరిశ్రమలమంత్రి గూడా ఆ బిల్లును ప్రతిపాదించవచ్చని సభాపతి నిర్ణయించారు.

జంటనగరాలకు సన్నబియ్యం రవాణా

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాదు, నవంబరు 27 : జంట నగరాలలో సన్నబియ్యం కొరత త్వరలో తీరుతుంది. విజయవాడనుంచి ఈ బియ్యం విరివిగా రవాణాకు ఏర్పాట్లు సాగుతున్నాయి.

వ్యవసాయమంత్రి శ్రీ బలిరామరెడ్డి నేడు విలేకరులకు ఈ విషయం వెల్లడిస్తూ జంటనగరాలలో ముతక బియ్యానికి ఇబ్బంది లేదన్నారు.

వర్తకుల అరెస్టు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 27 : దుకాణాలపద్ద ధరల జాబితాలను వుంచని వారినికి మిఖ్‌గింజ్‌లోని ముగ్గురు ప్రముఖ వస్త్రవర్తకులను నిన్న సాయంత్రం అరెస్టుచేశారు. వీరిపేర్లు: పి. ఎస్. మరియప్పన్, మహావీర్ పెర్షాద్, మఖరం, ప్రత్యేక డిప్యూటీ కలెక్టరు శ్రీ కె. నరసింహారావు ఆధ్వర్యాన ఈ అరెస్టులు జరిగాయి. ఒక వర్తకునివద్ద 152 బస్తాలు, మరోచోట 75 బస్తాలు దొరికాయి.

ఉస్మానియా విశ్వవిద్యాలయం సెనేటుకు ఎన్నిక

హైదరాబాద్, నవంబరు 28 : శ్రీయుతులు నారాయణరెడ్డి, (సాదరావు, రాందేవ్ రెడ్డి, శ్రీమతి లోడమిశ్రీ, బాబుజానీఖాన్ జీ నాయక్, మహమ్మద్ కమాలుద్దీన్ ఆహమ్మద్ నేడు జరిగిన ఎన్నికలో శాసనసభ్యులయిన ప్రతినిధులుగా ఉస్మానియా విశ్వవిద్యాలయం సెనేటుసభ్యులుగా ఎన్నికైనట్లు ప్రకటించబడింది.

వీరఘట్టంద గ్గర దారిదోపిడీ

హైదరాబాద్, నవంబరు 28: విశాఖపట్నంజిల్లాలో వీరఘట్టంద గ్గర వెంకటవటమటందగ్గర నవంబరు 26 న దారికాచి ముగ్గురు స్త్రీలనుండి రు 1650 విలువచేసే ఆభరణాలను దొంగిలించినట్లు ఇప్పుడికి సమాచారం అందింది. పోలీసు దర్యాప్తు జరుగుతోంది.

శ్రీ లకుం రాజయ్య ఎన్నిక

వరంగల్, నవంబరు 25: స్థానిక ఆజం జాహిమిల్లు వర్కర్లు 'మ్యూచువల్ బెనిఫిట్ ఫండ్ మరియు ఎయిడ్ కో—ఆపరేటివ్ సొసైటీకి అధ్యక్షులుగా శ్రీ లకుం రాజయ్య ఎన్నికైనారు.

శ్రీయుతులు తెనె బంధం (ఉపాధ్యక్షుడు), టి. తిరుపతి (కార్యదర్శి), కూచన మల్లేశం (కోశాధికారి), యూబాబ్, ఎం. చందర్, బి. కట్టయ్య, జె. రాజనర్సు, కె. కనకయ్య గార్లు (సభ్యులు)గాను ఎన్నికైనారు.

(స్వ. వి.)

వరంగల్ పట్టణ కాంగ్రెస్ సంఘ కార్యవర్గం

వరంగల్, నవంబర్ 23 : వరంగల్ పట్టణకాంగ్రెస్ కమిటీకి ఈ క్రిందివారు కార్యవర్గముగా ఎన్నుకోబడినట్లు ప్రకటించబడినది: శ్రీయుతులు డా. టి.యస్. మూర్తి (అధ్యక్షులు), అడువాల సత్యనారాయణరావు, అబ్దుల్ ఖాదర్ (ఉపాధ్యక్షులు), కె. విఠల్ రావు (కోశాధ్యక్షులు), దేవరకొండ చంద్రమౌళి (ప్రధాన కార్యదర్శి), యం. యాదగిరి, పిడి సిద్దయ్య (సంయుక్త కార్యదర్శులు) అనెళ్ళ బుచ్చయ్య, గంగు సత్యనారాయణ, ఖాజాబుద్దీన్, గోపీకిషన్‌లాహోటి, జె. లింగమూర్తి, కె. రాజన్‌బాబు, వేలుపుగొండ సర్వయ్య, శ్రీమతి కనుమమ్మగార్లు (సభ్యులు)

[స్వ. వి.]

మద్రాసు బెంగుళూరు రహదారిపై పలమనేరు సమీపంలో మొగలివద్ద రెండు లారీలు ఢీకొని పెద్దప్రమాదం సంభవించింది; ఒకలారీ వంతెనపై నుంచి క్రిందికి పడిపోయింది.

బియ్యంధర పెరుగుదలకు కారణం ప్రభుత్వ విధానమే

విజయవాడ బియ్యంవర్తకులసంఘం విమర్శ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

విజయవాడ, నవంబరు 27 : ఈ సంవత్సరం బియ్యంధర పెరుగుదలకు కారణం ప్రభుత్వం అనుసరిస్తున్న పంపిణీ విధానమేకాని వర్తకులు ఎంతమాత్రం కాదనీ, గతంలో స్వేచ్ఛావ్యాపారంలో పెరగని ధరలు నేడు ఎగుమతులు ప్రభుత్వం చేతులలోఉన్నా పెరగడమే ఇందుకు నిదర్శనమనీ విజయవాడ బియ్యం వర్తకులసంఘం ప్రభుత్వాన్ని విమర్శించింది.

ఇటీవలో ఆసోసియేషన్ రవాణాపై ప్రస్తుతం ఉన్న ఆంక్షలను అన్నింటినీ తొలగించనున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి చేసిన ప్రకటనకు వీరు హర్షం వెలిబుచ్చారు. అయితే ఈ నిర్బంధాల తొలగింపుతోపాటు, పట్టణాలకు జిల్లాలోని ఇతర గ్రామాలనుంచి తెచ్చేబియ్యానికి, రవాణా చార్జీలను వినిమయదారులనుంచి వసూలు చేయడానికి అంగీకరించవలసిరదని వీరు ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

గత నాలుగురోజులనుంచీ (కిలో 1 కి) అక్కుళ్ళు బియ్యంధరలను పోలుస్తూ, వర్తక సంఘ అధ్యక్షుడు శ్రీ పొట్టి సత్యనారాయణ ఈవిధంగా చెప్పారు.

	1961	62	63	64
	పై	పై	పై	పై
జనవరి	53	54	50	58
ఫిబ్రవరి	53	56	50	60
మార్చి	55	56	50	60
ఏప్రిల్	58	59	55	60
మే	58	60	56	60
జూన్	59	57	56	60
జూలై	60	59	62	60
ఆగస్టు	60	61	63	66
సెప్టెంబరు	62	63	64	66
అక్టోబరు	62	63	65	67
నవంబరు	62	62	63	67
డిశంబరు	62	62	63	67

1963 డిశంబరులో లెవీపద్ధతి అమలులోనికి వచ్చింది. 1964 జనవరినుంచి పైన పేర్కొన్న ధరలు కలెక్టరుచేత నిర్ణయించబడినవి.

ఈ పట్టికనుబట్టి చూస్తే, కొత్తధాన్యం వచ్చినరోజులలో బియ్యంధర కిలో 54 పైసలు మించలేదు. రైతుకు గిడ్డంగి బద్దె, వడ్డీ మున్నగునవి ఆస్సే కలిపితే, నెలకు 50 పైసల వంతున ధర పెరగాలి. అప్పుడే, రైతుకు వర్తకునికి కిట్టుబాటుఔతుంది. అలీతిని పెరిగే సన్నభక్తు అవి అధికధరలు కావు. 1961 నుంచి ఇతరరాష్ట్రాలకు ఎగుమతులను వ్యాపారస్తులే స్వేచ్ఛగా జరిపేవారు. అసలు ఆ రోజులలో మదరాస్ట్రంలో ధరలు పెరిగే అవకాశం ఉంది. కాని ఆవిధంగా జరగలేదు. 1963 డిశంబరులో 'లెవీ'రావడంతో వచ్చిన నష్టాన్ని పూడ్చుకోవాలన్న ఉద్దేశంవల్ల ధరలు కొంత పెరిగాయి.

"1964 జనవరిలో మన జిల్లాలో అక్కుళ్ళు బియ్యం ధరలను కలెక్టరు నిర్ణయిస్తూ కిలో 58 పైసలుగా ఏర్పాటు చేశారు. ఈనాడు తప్ప ఏనాడూ ప్రారంభంలో ఇంత ధరలేదు. ఈధరలో క్రమంగామార్పులు రావడంతో ఇప్పుడది 67 పైసలు అయింది.

"ఇంతధర పెరిగినా వర్తకునికిగాని, ఏ మయదారుకుగాని ఎంతమాత్రం లాభంగాలేదు. ఇరువురూ విపరీతమైన నష్టానికు గురి అవుతున్నారు.

మిల్లునుంచి గిడ్డంగికి ఒక క్వింటాల్ అక్కుళ్ళు బియ్యంవరే ధర రు. 66 ఔతోంది. అక్కుళ్ళు [illegible]క్స్ మిల్ రేటు రు64-50, రవాణా [illegible] 50 పైసలు, గోనెసంచీ బరీదు రు [illegible]50. ఈవిధంగా గిడ్డంగికి చేరిన బి[illegible] చిల్లర వర్తకునికి అందజేసేటప్పటికి [illegible] రు 1.89 పైసలు పిరుగుతో[illegible]గిన్నదద్దక్వింటాల్ ధర రు 66, క్వి[illegible]ర్ గొడౌన్ అద్దె వసూలుచేస్తున్నది రు[illegible] పైసలు, దుకాణం వద్దకు రవాణాఛార్జీ 62 పైసలు, గిడ్డంగిలో తూకంలేకుండా ఇస్తున్నందున క్వింటాల్‌కు 1 కిలోగ్రాం వంతున వస్తున్న లోటు ధర 67 పైసలు:

ఈ రీతిని వర్తకునికి అక్కుళ్ళు క్వింటాల్ రు 67-89 కు గిట్టుబాటు ఔతోంది.

"నిర్ణీత ధర ప్రకారం వర్తకుడు క్వింటాల్ రు 67 లకు అమ్మాలి. దీనికి తోడుగా బస్తాలవల్ల వస్తున్నది 75 పైసలు. మొత్తం రు. 67.75 వస్తోంది. ఇదేకాక, మనిషికి 5 కిలోచొప్పున చిల్లిగా అమ్మడంలో క్వింటాల్‌కు మరో కిలో లోటువస్తోంది. దీని ధరను కదిపితే, చిల్లరవర్తకునికి క్వింటాల్‌కు 81 పైసలు నష్టం వస్తున్నది.

"పోనీ, వినిమయదారు అయినా ఈ ధరవల్ల ఉపకారం పొందుతున్నాడా అంటే అదీ లేదు. ఇప్పుడు ఇస్తున్న అక్కుళ్ళు బియ్యం ధర కిలో 67 పైసలు. ఈ బియ్యాన్ని తిరిగి మర పెట్టించుకోవేందుకు అయ్యే ఛార్జి 6 పైసలు. మరల మర పట్టించడంవల్ల 1/8 వంతు తమకు ఖర్చు 9 పైసలు. ఈ విధంగా కిలో బియ్యం వినిమయదారులకు కిలో 82 పైసలకు కిట్టుబాటు ఔతోంది. ఈ ధర పెడితే గలింలో ఎంతో మంచిబియ్యం లభ్యమయేవి.

"ఇదివరలో మిల్లులనుంచి వేరుగా కొట్లకు తెచ్చేరాయకనుక అప్పుడు రవాణాఛార్జీలేదు. ఇప్పుడు అదనంగా ఎందుకు క్వింటాల్‌కు సగటున 62 పైసలు ఔతోంది."

అందరికీ సరిగా బియ్యం అందేందుకు ఆయన ఒక సూచనచేస్తూ, "ఒక్క అక్కుళ్ళకు మాత్రం ధరను నిర్ణయించి, ఈ బియ్యాన్ని నేరుగా బియ్యంఏజెంటులతో అమ్మించి, సన్నరకాల బియ్యానికి ధరలను నిర్ణయించకుండా స్వేచ్ఛావ్యాపారానికి వదలివేస్తే, ప్రజలందరికీ ఎలాంటి ఇబ్బందీలేకుండా బియ్యం అందుతాయి." అన్నారు.

హెనీ ★ ★ కార్ల్ ఆండర్సన్



క్రీడారంగం

గుజరాత్ పైఆంధ్రగెలుపు: ప్రసాద్ ప్రతిభ

అంతర్విశ్వవిద్యాలయ బాస్కెట్‌బాల్ పోటీలకు డా. ఎం. ఎల్. నారాయణచే ప్రారంభోత్సవం

(ఆంధ్రపత్రిక ప్రత్యేక విలేఖరి)

విశాఖపట్నం, నవంబరు 29: ఆంధ్ర విశ్వవిద్యాలయ ఆవరణలో 'సిల్వర్ జూబిలీ ఆడిటోరియమ్' స్టేడియాల నడ్డ యీ ఉదయం ప్రారంభమైన అఖిలభారత అంతర్విశ్వవిద్యాలయ బాస్కెట్‌బాల్ టూర్నమెంటు-దక్షిణ మండలము, అఖిలభారత ఫైనల్‌లో-ఆంధ్ర విశ్వవిద్యాలయంజట్టు, గుజరాత్ విశ్వవిద్యాలయ జట్టును 100-34 పాయింట్లతో ఓడించింది.

ఆంధ్రజట్టులో ప్రసాద్ 29, డి. వెంకటేశ్వర్లు 23, శ్రీనివాసమూర్తి 18, సామయ్య 17, కృష్ణ 10 పాయింట్లు కైవసం చేసుకున్నారు. గుజరాత్‌జట్టులో కిషోర్ గోయల్ 18 పాయింట్లు గెల్చుకున్నారు.

మైసూర్, పూనా విశ్వవిద్యాలయాల మధ్య జరిగిన రెండవపోటీలో మైసూర

పాశ్చాత్య దౌత్యకార్యాలయాలపై ఆఫ్రికన్ విద్యార్థుల దాడి

కాంగోలో జోక్యానికి నిరసనగా మాస్కోలో ప్రదర్శనలు: రష్యాకు బ్రిటన్,అమెరికాలఅభినందన

మాస్కో, నవంబరు 28: కాంగోలో పాశ్చాత్య రాజ్యాల జోక్యానికి నిరసనగా అనేకవందల మంది ఆఫ్రికన్, లాటిన్, అమెరికన్ విద్యార్థులు యిక్కడి అమెరికన్, బెల్జియన్, కాంగో (లియొపాల్డ్‌విల్) బ్రిటిష్ రాయబార కార్యాలయాల ముందుప్రదర్శనలు జరిపారు.

తమ దౌత్యకార్యాలయాలను జరిగిన నష్టానికి అమెరికన్, బెల్జియన్, బ్రిటిష్ రాయబారులు, సోవియట్ విదేశాంగశాఖకు తీవ్ర నిరసన తెలియజేశారు.

ప్రదర్శకులు, అమెరికన్, బెల్జియన్, కాంగో దౌత్యకార్యాలయాల కిటికీ అద్దాలను ధ్వంసంచేసి, అమెరికన్ దౌత్యకార్యాలయం ముందున్న ఒక అమెరికన్ కారును నిప్పుపెట్టారు.

ఈ దౌత్యకార్యాలయాలను కావలాకాస్తున్న సోవియట్, గుర్రపురౌతు పోలీసులు, యితర పోలీసులు, విద్యార్థులను లోపలికి ప్రవేశించకుండా ఆటకాయించారు. 'అమెరికన్, బెల్జియన్, బ్రిటిష్ సామ్రాజ్యవాదం నశించాలి' అంటూ నినాదాలు చేశారు.

పోలీసులు నివారిస్తున్నప్పటికీ లక్ష్యపెట్టకుండా దాదాపు 200 మంది విద్యార్థులు, కాంగో దౌత్యకార్యాలయంలోనికి ప్రవేశించారు. ఇద్దరు విద్యార్థులు ఒక కమ్మీదుగా పైకి ప్రాకి కిటికీ అద్దాన్ని బద్దలు కొట్టి రాయబారి నివాసమందిరంలోకి ప్రవేశించారు.

అక్కడ పైళ్లను, పత్రాలను వీధిలోకి గిరవాటువేశారు. ఇంతలో ఒకపోలీసు ఒక విద్యార్థిని అమాంతంఎత్తి కిటికీగుండా వీధిలోకి విసిరివేశాడు.

ఇదిట్లా ఉండగా, అమెరికన్ దౌత్యకార్యాలయం ముందున్న గుంపు బెల్జియన్ రాయబారకార్యాలయానికి పోసిపోయారు. వారక్కడ ఒక అరగంటసేపు ప్రదర్శనలు జరిపారు

'రాయబార కార్యాలయం ముందు వారు స్వర్గీయ కాంగో ప్రధాని పాట్రిస్ లుముంబా చిత్రపటాలను వేలదీశారు.

'ఆఫ్రికాకు అవమానకరమైన పోంజే' అని నినాదాలు చేశారు.

ఇనుపచువ్వలున్న వెలుపలి ఆవరణకు, బ్రిటిష్ రాయబార కార్యాలయ భవనానికి మధ్య విశాలమైన ఆవరణ ఉన్నందువల్ల యీ కార్యాలయం రాళ్ల దెబ్బలను తప్పించుకున్నది.

సోవియట్ విద్యార్థులు యీ ప్రదర్శనల్లో పాల్గొనలేదు. కొందరు చిన్నపిల్లలు మాత్రం యీ గలభాను తికమకపెడుతూ ప్రదర్శకులతోపాటు తిరిగారు.

సోవియట్ యూనియన్‌కు నిరసన

తమ తమ రాయబార కార్యాలయాలకు సంభవించిన నష్టానికి సోవియట్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని పేర్కొంటూ. అమెరికన్, బెల్జియన్, బ్రిటిష్ రాయబారులు సోవియట్ విదేశాంగశాఖకు తీవ్రనిరసన తెలియచేశారు. తమ కార్యాలయాల మరమ్మతులకు అయ్యేమొత్తాలను రష్యన్లే చెల్లించాలని గూడా వారు కోరారు.

కాంగో రాయబార కార్యాలయంగూడా యిదే విధమైన నిరసనపత్రాని అందజేయనున్నట్లు ఆ కార్యాలయ ప్రతినిధి ఒకరు చెప్పారు.

అమెరికా రాయబారి కార్యాలయంపై దాడి మాస్కోలో గోల

మాస్కో, నవం 28: కాంగోలో ఇటీవల జరిగిన చర్యలను పురస్కరించుకొని మాస్కోలోని వందలాది ఆఫ్రికన్ విద్యార్థులు, కొందరు రష్యన్ విద్యార్థులు ఇక్కడి అమెరికా రాయబారి కార్యాలయంపై దాడిచేశారు.

పోలీసును సహాయానుగూడా చీల్చుకుపోయి వీరు ఆ రాయబారి కార్యాలయంమీద రాళ్లు రువ్వి, ఆ కార్యాలయం కిటికీలు విరగ్గొట్టారు.

కాంగోలోవిదేశీజోక్యం:ఆఫ్రికా రాజ్యాల సంఘం హెచ్చరిక

డిసెంబరు 18 న అడిస్ అబాబాలో అధినేతల చర్చ: అమెరికాచే ఆరోపణల తిరస్కృతి

నైరోబీ, నవంబరు 28: కాంగోలో విదేశీజోక్యాన్ని తీవ్రంగా ఖండిస్తూ ఆఫ్రికా సమైక్యతాసంస్థవారి కాంగో రాజీసాధకసంఘం నేడు ఒక హెచ్చరికచేసింది. ఆఫ్రికన్ రాజ్యాధినేతలు ఈ విషయం చర్చకు అడిస్ అబాబాలో డిసెంబర్ 18 న సమావేశం కావాలని సూచించింది.

కాంగోలో అమెరికా సైనిక జోక్యం చేసుకున్నదన్న ఆరోపణలను వాషింగ్టన్‌లో అమెరికా విదేశాంగశాఖ ఖండించింది. కేవలం మానవతా దృష్టితో, కాంగోప్రభుత్వ సమ్మతిపై, విమానాలను పంపి బందీల ప్రాణాలు రక్షించడం జరిగిందని ప్రకటనలో వివరించారు. 18 వేర్వేరు జాతులకు చెందిన ఆమాయికపౌరులను కాపాడడానికి వేరే అవకాశాలను తిరుగుబాటుదారులు కల్పించలేదని జెనీవా నిబంధనలకు మానవతా మాత్రాలకు, విరుద్ధంగా చాలామంది పౌరులను బందీలుగా వుంచారని పేర్కొన్నారు. గత రాత్రినుంచే కాంగోనుంచి బెల్జియం పౌరాటూవర్గ ఉపసంహరణ ప్రారంభమైనదని అందులో తెలిపారు:

ఉత్తరకాంగోలోని పాక్ ప్రాంతంలో 40 మంది బ్రిటిష్, కెనడియన్, ఆస్ట్రేలియన్, మతప్రచారకులు వున్నారని వారిని ఇవతలకు తీసుకురావడానికి అత్యవసరవథకం కలదని ఆల్‌ఫ్రెడ్ లార్సన్ అనే అమెరికన్ మతప్రచారకుడు నేడు లియొపాల్డ్‌విల్లీలోచెప్పారు. వాంబా పట్టణంలో 50 మంది శ్వేతజాతి వారిని చంపివుంటారన్న వార్తలు వివరాలు తెలుసుకోవాలని లియొపాల్డ్‌విల్లీలోని దౌత్యవర్గాలవారు, ప్రభుత్వాధికారులు ఆసక్తితో వున్నారు. కాంగోనది ఎడమగట్టున 28 మందిని తిరుగుబాటుదార్లు వధించారని అధికారులు అంటున్నారు. కాని అసంఖ్య 48 అని అనధికార వార్త.

కాంగో విప్లవప్రభుత్వానికి సహాయపడాలని, శరణార్థులుగా వచ్చినవారికి తగు సదుపాయాలు కల్పించాలని సూడాన్ మంత్రివర్గం ప్రత్యేక సమావేశంలో నిశ్చయించింది. నివ్వార్క్‌పోర్ట్‌లో అమెరికా, బెల్జియంలకు వ్యతిరేకంగా స్కూలు పిల్లలు ప్రదర్శనలు కావరగించారు.

బెల్జియం పౌరాటూవర్గను కామినా స్వదేశానికి చేర్చుతున్నారని అక్కడనుంచి స్వదేశానికి తిరిగిపస్తారని బ్రసెల్స్‌లో అధికారప్రకటన వెలువడింది.

కాంగోలో సామ్రాజ్యవాదుల సాయుధ దురాక్రమణ చాలా తీవ్రమయిన విషయమని, నూతన స్వతంత్ర ఆఫ్రికారాజ్యాలను తమ నవక్రొత్త వలసవాదం "ఉచ్చు"లోకి లాగాలన్న అమెరికా ప్రయత్నమేనని చైనాకమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు మావో-సే-టుంగ్ గత రాత్రి ఒక హెచ్చరికచేశారు.

"ఇదివరలో సమితిద్వారా నీ లయిన మోసాలు, దురాగతాల చేయించింది. ఇప్పుడు బెల్జియం, బ్రిటన్‌లతో కలసి లాలూపీడి స్వతంత్రంగానే సాయుధజోక్యం చేసుకుంటున్నది. అయినా కాంగోలో ప్రజలు వంటరిగా లేరు. చైనా ప్రజలు వారి అండవున్నారు అమెరికా సామ్రాజ్యవాదం, అన్నిదేశాలలోని అభి[illegible] విరోధకులు కేవలం కాగితపు పెద్ద పులులు.

"దక్షిణ వియత్నాంలో అమెరికా దురాక్రమణ సాగిస్తున్నది. లావోస్‌లో జోక్యం చేసుకుంటున్నది, కాంబోడియాను బెదిరిస్తున్నది. క్యూబాపట్లనాన్ని అణచివేసి చూస్తున్నది. పశ్చిమజర్మనీ, జపాన్‌లను అణ్వస్త్ర స్వాధీనరాలుగా మార్చుదామన్న ప్రయత్నంలో వున్నది. బ్రిటన్‌తో కలసి మలయాసియా సృష్టికి తోడ్పడి ఇండోనేషియావంటి దేశాలకు ప్రమాదం కలిగిస్తున్నది." అని శ్రీ మావో తమ ప్రకటనలో వివరించినట్లు సనవైనా వార్తాసంస్థ తెలిపింది.

వియత్నాం యుద్ధం విస్తరణ వార్తలు

జాన్సన్ నరసన: కాంగోలో అమెరికా పాత్ర సమర్థన

జాన్సన్‌సిటీ, నవంబరు 28: వియత్నాంపై ప్రస్తుతం ఉన్నతస్థాయిలో జరుగుతున్న విధాన చర్చల ఫలితంగా ఆశ్చర్యకరమయిన ప్రకటనలు వెలువడగలవని తాము భావించడంలేదని అమెరికా అధ్యక్షులు శ్రీ జాన్సన్ నేడు స్పష్టంచేశారు.

విలేఖరులతో మాట్లాడుతూ ప్రస్తుతం సాగే యుద్ధాన్ని ఉత్తర వియత్నాంలోకిగాని లావోస్‌కు విస్తరింపజేసే సూచనలు కలవన్న వూహాగానాన్ని శ్రీ జాన్సన్ నిరసించారు. కాంగోలో అమెరికా పాత్రను సమర్థించారు. బెల్జియం పౌరాటూవర్గను అమెరికా విమానాలలో తీసుకువెళ్లడంద్వారా వందలు వేలు జనాన్ని కాపాడినట్లయిందన్నారు. కొందరు శ్వేతజాతిబందీల మూకవుమ్మడి హత్యలు ప్రస్తావిస్తూ ఇందుకు బాధ్యులయిన వేరస్థులను తప్పక శిక్షించడం జరుగుతుందన్నఆశను వ్యక్తంచేశారు.

జంటనగరాల్లో రేషనింగ్

శాసనసభా కాంగ్రెసు పక్షం విముఖత

హైదరాబాద్, నవంబర్ 28: జంటనగరాల్లో రేషనింగ్ ప్రవేశపెట్టడానికి శాసనసభా కాంగ్రెసుపక్షంలోని అధికసంఖ్యాకులు విముఖతను ప్రదర్శించారని తెలుస్తోంది.

ఇవాళ మధ్యాహ్నం 3 గంటలకు శాసనసభా కాంగ్రెసుపక్షము శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతన సమావేశమైనప్పుడు ముఖ్యమంత్రి ఆహారపరిస్థితినిగూర్చి, సేకరణ జరుగవలసిన విషయాలనుగూర్చి సభ్యుల అభిప్రాయాలను తెలుపగోరారు. వ్యవసాయమంత్రి ప్రస్తుతము రాష్ట్రములోవున్న పరిస్థితిని తెలిపారు. శ్రీయుతులు కందుల ఓబుల్‌రెడ్డి, టి. వి. ఎస్. చలపతిరావు, టి. అంజయ్య ప్రభృతులు అనేకమంది తమ అభిప్రాయాలను వెల్లడించారు.

కాశ్మీరుపట్లు రష్యా వైఖరి మారలేదు

పాక్ నాయకులకు రష్యా మంత్రి స్పష్టీకరణ

మాస్కో, నవంబరు 28: కాశ్మీరు భారత అంతర్భాగమన్న సోవియట్ దృక్పథం ఇటీవలి క్రెమ్లిన్ నాయకత్వ మార్పుల ఫలితంగా ఏమీ మారలేదని ఉపవిదేశాంగ మంత్రి లాపిన్ పాకిస్తానీ నాయకులకు స్పష్టం చేసినట్లు నమ్మకంగా తెలిసింది.

ఇటీవల ఆయన ఇక్కడకు వచ్చినప్పుడు ఈ సంగతి తెలియజేశారట. దానితో ఇక పాక్ నాయకులు కాశ్మీరుగురించి వివరంగా చర్చించడం మానుకున్నారట. సోవియట్ విదేశాంగ విధానంకూడా ఏమాత్రం మారలేదని శ్రీ లాపిన్ హామీ నిచ్చారని తెలియవచ్చింది.

పంటలకయ్యే ఖర్చులు మూడుజిల్లాల్లో సర్వే

శ్రీ లక్ష్మీనరసయ్య వెల్లడి

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, నవంబర్ 28: రాష్ట్రంలో పంటలు పండించటానికయ్యే ఖర్చునుగూర్చి అర్థశాస్త్ర, గణాంకశాఖల రాష్ట్రబ్యూరో సర్వే జరుపుతున్నది.

ఈ విషయాన్ని నేడు పంచాయతీరాజ్ మంత్రి డాక్టర్ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య ఆంధ్రప్రదేశ్ శాసనసభలో కొంతమంది సభ్యుల ప్రశ్నకు సమాధానంగా తెలియచేశారు.

అనుబంధ ప్రశ్నలకు సమాధానంచెప్తూ ఆయన ఈ సర్వే కృష్ణా, చిత్తూరు, నిజామాబాదుజిల్లాల్లో జరుపబడుతున్నదని, వరి, చెఱకు, వేరుశనగ, పప్పుజొన్న పంటలపై ఈ సర్వే జరుగుతున్నదని చెప్పారు. 1965 మధ్య ప్రాంతానికి ఈ సర్వే పూర్తికావచ్చునని అనుకుంటున్నారు. ఈ మూడుజిల్లాల పని పూర్తయినాక దానిని ఇతర జిల్లాలకు విస్తరించే సమస్య పరిశీలింపబడుతుందని మంత్రి తెలియచేశారు.

మహారాష్ట్రలో సారా తయారు

రాష్ట్రప్రభుత్వ నిర్ణయం

నాగపూర్, నవం 27: మహారాష్ట్రలో సారా ఉత్పత్తిని అనుమతించికి రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించింది.

ఈ విషయాన్ని రాష్ట్రశాసనసభలో రాష్ట్రమద్యనిషేధమంత్రి శ్రీ సోలాపూర్కే ప్రకటించారు.

ఇందుకుగాను లైసెన్సులు మంజూరు చేసేందుకు వీలుగా మద్యనిషేధచట్టం క్రింద నిబంధనలు తయారు చేయబడుతున్నాయని కూడా ఆయన చెప్పారు.

తిరుగుబాటు నాగులతో తిరిగి చెడిమాలో చర్చలు

ఫలిస్తాయని శ్రీ నారాయణ్ ఆశాభావం

ఇంఫాల్ (మణిపూర్), నవంబర్ 28: అజ్ఞాత వాసంలోవున్న నాగానాయకులతో జరుగుతున్న ప్రస్తుత దశ చర్చలు కొంత అభివృద్ధిని సాధించగలవని ఆశిస్తున్నట్లు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేడిక్కడ ప్రకటించారు.

ఆయన నేటి ఉదయం కలకత్తానుండి ఇక్కడకు వచ్చారు. మధ్యాహ్నం కోహిమాకు వెళ్ళారు.

గ్రామస్థులవద్దనుండి బలవంతంగా డబ్బు వసూలుచేయుట, తూర్పు పాకిస్తాన్‌లోకి వెళ్ళి ఆయుధసహాయం తెచ్చుకోవటం వంటి పనులద్వారా నాగులు ఒప్పందాన్ని ఉల్లంఘించటం కొనసాగితే శాంతిచర్చలు భగ్నమయ్యే అవకాశం ఉన్నదని శ్రీ నారాయణ్ హెచ్చరించారు,

నేటి మధ్యాహ్నం చెడిమాలో అనుకున్న ప్రకారం భారతప్రభుత్వ ప్రతినిధులు, అజ్ఞాతవాసంలోని నాగనాయకుల మధ్య శాంతిచర్చలు తిరిగి కొనసాగింపబడినాయి. శాంతిబృందం సభ్యులెరూ లేకుండా ఈ చర్చలు 90 నిమిషాలసేపు జరిగాయి. సౌహార్దపూర్వకమైన సన్నిహిత వాతావరణంలో చర్చలు జరిగినట్టు తెలుస్తున్నది. తర్వాత సమావేశం వాయిదా పడింది.

తదుపరి పరుసు చర్చలను డిశంబరు మధ్య ప్రాంతంలో ప్రారంభించాలని తాత్కాలికంగా నిర్ణయించారు.

నాగసమస్యకు ఎటువంటి రాజకీయ పరిష్కారాన్ని కుదుర్చుకున్నా అది భారతసమగ్రాధికారిలోనిదై ఉండాలని భారతప్రభుత్వ బృంద నాయకుడు శ్రీ యు.డి. గుణదేవయా స్పష్టంచేసినట్టు తెలుస్తున్నది.

నేటి చర్చల్లో భారతప్రభుత్వ బృందం, నాగవిద్రోహులు తమపై జరిగియుంటున్న దౌర్జన్యాలకు సంబంధించిన డాక్యుమెంట్లు అప్పగించే విషయమై కొన్ని వివరణలను కోరింది. ఈ పత్రాలను భారతబృందానికి సమర్పించటానికిగాను శాంతిబృందానికి యివ్వనున్నట్టు తిరుగుబాటు నాయకులు తెల్పారు.

నాగరాష్ట్రం ముఖ్యమంత్రి శ్రీ షీలూ ఆనో నేటి చర్చల్లో పాల్గొనలేకపోయారు.

పరిషత్ సభ్యుడు జాఫర్ అలీకి అనర్హత

హైదరాబాద్, నవంబరు 27: భారత ప్రభుత్వ ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి మంత్రిత్వమునకు సలహాదారుడుగా ప్రవేశం వచ్చే ఉద్యోగములోవున్నందున శాసనపరిషత్‌లోనామినేటెడ్‌సభ్యుడు శ్రీ యం. జాఫర్‌అలీ సభ్యులుగావుండే అర్హత కోల్పోయినట్టు అసాధారణ గెజెట్‌లో ప్రకటించబడింది.

లోకల్ లైబ్రరీ అథారిటీ

వరంగల్, నవంబర్ 26: వరంగల్‌జిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీకి సభ్యులుగా శ్రీ ఇల్లా రామకోటార్య, శ్రీ పి. మల్లయ్య నియమితులైనారు.

6 గ్రంథాలయాలకు చెందిన 55 మంది సభ్యులు హాజరై ఓటు చేశారు. జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ శేషం వెంకయ్య యీ ఎన్నికను నిర్వహించారు. (స్వ. వి.)

ఆహారోత్పత్తిలో సాంకేతిక ప్రక్రియలు

భారత్‌కృషి: అంతర్జాతీయ సహకారానికి విజ్ఞప్తి

బొంబాయి, నవంబరు 27: ఆహారోత్పత్తిలో వైజ్ఞానిక ప్రక్రియలకు, సాంకేతిక పద్ధతులను ప్రవేశపెట్టడంకోసం భారతదేశం చేస్తున్న కృషిలో అంతర్జాతీయ సహకారం అవసరమని నిన్న ఇన్పుట కేంద్రఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం విజ్ఞప్తిచేశారు.

యూఖిస్ కాంగ్రెస్‌వారు నిర్వహించిన గోష్ఠిలో మాట్లాడుతూ ఎరువులు మొదలైనవాటిని సరిగ్గా వాడకపోవడం వల్లనే భారతదేశం పంటలుకూడా బాగా పండడం లేదని చెప్పవచ్చునని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

ప్రస్తుతం పొందిన విత్తనాలనంస్థలకు భారత దేశంలో తగు సౌకర్యాలను కల్పించడాన్ని గురించి భారతప్రభుత్వం ఆలోచిస్తున్నట్టు శ్రీ సుబ్రహ్మణ్యం ఈ సందర్భంలో వెల్లడిచేశారు.

ఆహారపరిస్థితి ఇప్పుడు బాగుపడిందని, ప్రభుత్వం ఇక ప్రమత్తంగా వుండదనికూడా ఆయన చెప్పారు.

శాస్త్రి-సాదిక్ చర్చలు

న్యూఢిల్లీ, నవంబరు 28: కాశ్మీరు ప్రధాని శ్రీ బి. ఎం. సాదిక్ నిన్న ఇక్కడ ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రిని కలుసుకున్నారు.

శ్రీ సాదిక్ నిన్న మధ్యాహ్నం ఇక్కడకు వచ్చారు. ఆయనవెంట రాష్ట్ర అంతరంగిక వ్యవహారాల మంత్రి శ్రీ డి. పి. ధార్ కూడా వచ్చారు.

కాన్పి రాజకీయశక్తుల కార్యకలాపాలవల్ల కాశ్మీరులో ఏర్పడిన పరిస్థితిని గూర్చి శ్రీ సాదిక్ ప్రధానితో మాట్లాడినట్టు తెలుస్తున్నది.



"స్టేట్ బ్యాంక్ ప్రయాణీకుల చెక్కులు గురించి ఎవరైనా అయనకు చెప్పవలెను"

ఆయుధపాణులైన రక్షక భటులు నియోగం చాలా సౌమ్య వ్యవహారం. మీద కావలసిన సొమ్ము సంరక్షణ స్టేట్ బ్యాంక్ ప్రయాణీకుల చెక్కుల మూలంగా ఎందుకు పెంచగొని పోరాదు? అని పూర్తిగా సురక్షితం మరియు ఎంతో ఎక్కువ అనుకూలం.

ది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రు. 50/- పరిమితి రు. 100/- విలువగల తమ స్వంత రూపాయి ప్రయాణీకుల చెక్కులను సమకూర్చుచున్నది. వీటి రొకుమును ది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క 1700 ఆఫీసులలోను ప్రముఖమైన పాలుగాకాంది. స్టేట్ బ్యాంక్ ప్రయాణీకుల చెక్కులను తీసుకోండి.

మరియు అవి అత్యధికమైన ఆఫీసులలోను దేనియందైనా తీసుకోవచ్చును. భారత దేశమందును విదేశాలందును చెల్లించే వీలుండు గల విమానాశ్రయము లందును, హోటళ్ళు మరియు పోవుచుండు కూడా వాటి రొకుమును పొంద వచ్చును. ఎక్కడైనా, ఎవరికైనా, ఎప్పుడైనా, ట్యాంకింగ్ కాలానంతరం సహితం అవి చెల్లు బాటగునుకు అనుకూలమైనవి. కనిపించిన లాంఛనము అక్కర్లేదు. ప్రమాదం లేదు. పోగొట్టుకొన్నయెడల ఆ చెక్కులను అదుపు చేయడం మరియు చెక్కులను తిరిగివచ్చును.

ది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

Alyars SB. 592 TL.

మాకు అత్యంత ముఖ్యమైన ఖాతాదారు

దశాబ్దాల తరబడిగా చిన్నచిన్న వ్యాపారుల సహాయ సహకారాలపై సదరన్ రోడ్‌వేస్ అభివృద్ధిగాంచింది. కాగా, చిన్నచిన్న బంగీలను రవాణా చేయడంలో సదరన్ రోడ్‌వేస్ ప్రత్యేక విశిష్టత గడించింది. పెద్ద పెద్ద బరువు లెత్తడం తరుచుగా జరగదు.

ప్రతి సరుకునీ పెట్టెలలో పెట్టి పార్శిలు కట్టడం ఖర్చుతో కూడిన పని. రైతులు, చిన్నచిన్న దుకాణదారులు సర్వదా ఇలాంటి ఖర్చును భరించలేరని మొట్టమొదటగా మేము గ్రహించాము. కాగా, పెట్టెలలో పెట్టి బద్దీలు కొట్టి పకడ్ బందీగా అప్పేనేగాని పుచ్చుకోమని చెప్పకుండా, అలా లేనివాటినికూడా సదరన్ రోడ్‌వేస్ తీసికొని రవాణా చేయడం ప్రారంభించింది. ఇలాంటి సరుకులను జాగ్రత్తగా ప్రత్యేక పద్ధతిలో లారీలలో అమర్చి పెడతాం. వస్తువులు విహారం దెబ్బ తినకుండా, పెట్టెలలో పెట్టి పంపినంత భద్రంగా రవాణా అవుతాయి.

సదరన్ రోడ్‌వేస్ (ట.వి.యస్ వారి సంస్థ) సర్వదా ఖాతాదారుల విశ్వాసాన్ని చూరగొనడానికి ఏమీ చేయవలసి వచ్చినా వెనుకాడరాదన్న సూత్రాన్ని అనుసరిస్తున్నది. వ్యక్తిగతంగా ప్రతి ఖాతాదారు పట్లా మేము చూపే ప్రత్యేక శ్రద్ధ దీనికి తార్కాణం.

సదరన్ రోడ్‌వేస్ ప్రైవేట్ లిమిటెడ్
మధురై
TVS

FDS SR 458 TB

డబ్బు - డబ్బు - డబ్బు
ఏ తీరిక కాలంలో వెలకు రు. 300 లు అతి సులువుగా సంపాదించవచ్చు.
ఉచిత వివరాలకు వ్రాయండి:
దేశసేవ ప్రచురణలు,
ఏలూరు (ఆంధ్ర)
—SWASTIK

బహిరంగ ప్రకటన

కృష్ణాజిల్లా, దివితాలూకా, వక్కలగడ్డ గ్రామ పెడ్ కరణం శ్రీ పింగళి శ్రీరామచంద్రమూర్తి, అతని ఉద్యోగమునకు రాజీనామా యిచ్చి గ్రామం వదలి వెళ్ళిపోయినారు. ఆయన జాడ తెలిసినవారు దయతో ఈ క్రింది అడ్రసుకు తెలియజేయగోరుతాను.

తుమ్మలపల్లి రామకోటేశ్వరరావు, నాగవరప్పాడు, గుడివాడ(పోస్టు), కృష్ణాజిల్లా

అండమాన్ గవర్నమెంటు టింబరు డిపో, మద్రాసు-9.
వేలము నోటీసుకు సవరణ

ఈ క్రింది సంతకపుదారుని కార్యాలయము నందు 3, డిసెంబరు 1964 తేది జరుగవలసియున్న కలప వేలము **7 డిశంబరు 1964** తేది ఉ॥ 11 గంటలకు వాయిదాపడబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

జె. కె. మెహతా,
టెలిఫోన్: 23793 } అసిస్టెంటు కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్.

ఉచితము! ఉచితము!!

తెల్లమచ్చలు

"స్వితికా" తెల్లమచ్చలను సమూలముగా నాశనము చేయుటలో విశిష్టమైన ఆయుర్వేద ఔషధము. రాత్రింబవళ్లు కష్టపడి సాధించిన దివ్య ఔషధము. ఒక నెల రోజులు వ్రచారమునకై ఉచితముగా ఒక సీసా మందు పంపబడును. వ్యాధికాలు ఉత్తరంలో వ్రాయండి.

Shyam Ayurved Bhavan
P. O. Katrisarai (Gaya)



కేమెల్ ఇంకు

సంపాదకీయం

భారత రక్షణ పటిమ

—కొన్ని సలహాలు

* శ్రీ ఇంద్రమల్ హోత్రా *

వచ్చే సంవత్సరంనుంచి దేశంలో నిర్బంధ సైనిక సమీకరణం గొప్పగా కాకపోయినా, కొద్ది ఎత్తులోనైనా ప్రారంభం కాగల సూచనలు కనిపిస్తున్నాయి. ఇంజనీరింగ్ పట్టభద్రులు, సాంకేతిక పట్టభద్రులు విధిగా సైన్యంలో "కమిషన్డ్" ఆఫీసర్లుగా కొలువు చేయగల అవసరం కలగవచ్చు నన్నుకుంటున్నారు.

ఇంతవరకు సైన్యంలో మనుష్యులను సమకూర్చుకొనే పద్ధతిని అనుసరించి ప్రభుత్వం తీసుకుంటున్నది. ఇప్పుడు ఈ విధానం కొద్దిగా మారి పద్ధతి గోసం ఏర్పడుతోంది. సైన్యం విస్తరణ కార్యక్రమాలు బ్రహ్మాండంగా అనుకు జరుగుతున్నాయి. ఆదేవిధంగా వాటి క్రమబద్ధం చేయటం, ఆధునికీకరించడం మొదలైన కార్యక్రమాలు కూడా సుష్టుగా నడుస్తున్నాయి. అయితే ఏటేట్లో గూడా కొన్ని లోపాలున్నాయి. ఆ లోపాలను సర్దుబాటు చేసుకోవటానికే ఈ నిర్బంధ సేకరణ పద్ధతి అనుల్లోకి రానున్నట్లు అవగతమౌతుంది. 1962 లో రెండు సంవత్సరాల క్రిందట చైనా దండయాత్ర కొనసాగిన అనంతరం యీ సైనిక విస్తరణాధిక కార్యక్రమాలు అమల్లోకి వచ్చాయి. అచ్చితంగా చెప్పాలంటే నవంబర్ 20 వ తారీఖున ఈ కార్యక్రమాలు ప్రారంభం చేయబడ్డాయి ఆ రోజున రక్షణ మంత్రిత్వశాఖా అధిపత్యం వహించింది. ఆరోజున శ్రీ కృష్ణమీనన్ స్థానే, శ్రీ వై. బి. చవాన్ రక్షణ మంత్రి అయినారు. జనరల్ థాపర్ స్థానే జనరల్ చౌధరీ సైనిక నిపుణాధిపతి అయినారు. ఈయన యీ పదవిలో 1966 జూన్ దాకా ఉంటారు.

రక్షణశాఖలోను, సైన్యంలోను కొత్త అధిపతులు వచ్చినందువల్ల దేశరక్షణ వ్యవహారాలను గురించి ఎంత జరుగాలో అంతా జరిగిందనుకోవడం సరికాదు. జరిగిందేదో చాలా జరిగింది—యింతకన్న బాగా, యింతకన్న గొప్పగా, యింతకన్న తొందరగా జరిగిఉండదని అనుకోవటం గూడా సబబుకాదు. అయితే యింతవరకు జరిగిన కృషిని ఒకసారి వెనుకకు తిరిగి సమీక్షించుకుంటే అది గర్వపడటానికి, సంతృప్తి పొందటానికి కారణమై కనిపిస్తుంది.

ఈ రెండు సంవత్సరాలలోను సైన్యం, బలం, పురుషుల సంఖ్య 2/3 వంతులు అధికంగా పెరిగింది. అయితే దేశం పిలుపు విని సైన్యములో చేరటానికి ప్రజలు ఎంత గొప్పగా సంసిద్ధులైనారో దానినిగాని లేక సైన్యం సాధించిన గొప్ప విషయాలను గాని, యిదివుత్తిగా అభివ్యక్తం చేయజాలదు. ఈ రెండు సంవత్సరాలలో ఈ గోపుగా దాదాపు 15 లక్షల మంది యువకులు, సైన్యంలో చేరటానికి ముందుకు వచ్చారు. సైనికాధికారులు రాత్రింబవళ్లు పనిచేసి, ఈ ముందుకు వచ్చినవారిలో దాదాపు 3 లక్షల మందిని, సమర్థులైనవారిని, తగిన శక్తి అర్హతలుగల వారిని సైన్యంలోకి తీసుకున్నారు. ఇప్పుడు వీరు శిక్షణ పొందుతున్నారు. ముఖ్యంగా ఎత్తయిన ప్రదేశాలలో యుద్ధంచేసే పద్ధతులను వీరికి శిక్షణ యివ్వబడుతోంది. ఈ శిక్షణఎంతో సమర్థంగా యివ్వబడుతున్నదంటే వచ్చే మార్చి నాటికి అరు పటాలాలు పూర్తి శిక్షణ పొంది సిద్ధం అవుతున్నాయి. ఇందులో అయిదు పర్వత ప్రదేశాలలో యుద్ధానికి తగిన పటాలాలు, సుసజ్జితము, త్వరసంచరణ శీలము అయిన 21 డివిజన్ల సైన్యాన్ని నిర్మించాలని, ఎనిమిది లక్షల మందితో సైన్యం ఏర్పాటు కావాలని పెట్టుకున్న లక్ష్యం కనుచూపు మేరలో పడ్డట్లే చెప్పుకోవలసి ఉంటుంది. వచ్చే సంవత్సరం మార్చి మూడు పదాతి పటాలాలను, పార్వతీయ సైనిక పటాలాలను నూర్చాలని పెట్టుకున్నారు. అది జరిగితే స్వతయుద్ధాల్లో నిపుణమైన సైన్యం, ఎనిమిది పటాలాలదాకా దేశానికి ఒనగూడి వస్తుంది.

సైన్యంలో జరుగుతున్న యీ విస్తరణ కార్యక్రమంలో గొప్ప విశేషం ఉంది. పూర్వం ఎన్నడూ లేనంతగా భారత సమాజ ప్రతిబింబంగా యిది యిప్పుడు తయారౌతోంది. పూర్వం సైనిక తరగతులనీ, సైనికేతర తరగతులనీ ఒక విభాగం దేశంలో ఉండేది. ఇప్పుడది పోతోంది. సైన్యంలోకి, అధికంగా యువజనాన్ని ప్రవహింపజేయడంచేత యీ రకమైన వర్గ విభేదం, దేశంలో అంతరించిపోతోంది. ఇప్పుడు సైన్యంలో దేశంలోని అన్ని ప్రాంతాలవారికీ ప్రాతినిధ్యం ఉంది. లాహౌల్, స్పితీలనుగర నుంచి లక్కదీవులదాకా నివసిస్తున్న జనానికి ప్రాతినిధ్యం లభిస్తోందని ఒక రిక్రూటింగ్ ఉద్యోగి అన్నారు. ఇందులో ప్రతి తరగతి జనానికి ప్రాతినిధ్యం లభిస్తోంది. ఈ పద్ధతి ఆఫీసర్లలో కన్న సామాన్య సైన్యంలో విస్తృతప్రాతిపదికగా జరగోపడస్తోంది. ఈ రకమయిన దృష్టిలో అన్నిటికంటే గొప్ప విశేషం ఒకటి ఉంది. ఆరు నెలల క్రిందట పింగుళూరులోని ఒక పూడ్చు పనివాని కూమారునకు సైన్యంలో 'ఎమర్జన్సీ కమీషన్' లభించింది. అందుకుగాను ఆ నగరంలో ఉత్సవాలు జరిపారు. ఈ రెండు సంవత్సరాలలో జరిగిన అనేక గొప్ప విషయాలలో యిది ఒకటి.

* * *

చైనావారు, భారతదేశంమీద దండెత్తిన రోజున భారత సైన్యంలో 'ఆఫీసర్లు' కొరత అధికంగా ఉంది. జరిగిన రెండు సంవత్సరాలలోను 1300 మంది ఆఫీసర్లకు సైన్యం "కమిషన్" చేశారు. అయినా యీ కొరత తీరలేదు. ఇంకో రెండేళ్లలో సైన్యానికి సంబంధించిన సాంకేతిక విభాగాల్లో అప్పటికిన్న అన్ని విభాగాల్లోను ఈ కొరత తీరిపోతుంది. సాంకేతిక విభాగాల్లో ఏర్పడి ఉన్న కొరతను తీర్చటానికి యింకా మార్గం అంటూ లేదు. కాబట్టి నిర్వచధపు కొలువు పద్ధతిని అమల్లోకి తీసుకురాక తప్పని పరిస్థితులు ఏర్పడుతున్నవి.

ఈ వ్యవహారంలో ఒక విచిత్రమైన పరిస్థితి ఏర్పడిఉంది. మెట్రిక్యులేషన్ పరీక్ష యుత్తీర్ణులవారితో నిండగల విభాగాల్లో గూడా సాంకేతికమైన ఉద్యోగాలకు తగినంత మందిని సమకూర్చుకోగలడం కష్టం అవుతోంది. మెట్రిక్యులేషన్ పరీక్ష యుత్తీర్ణులవారంటే లేక యీ పరిస్థితి ఏర్పడటం లేదు. కొన్ని రాష్ట్రాల్లో ఇంగ్లీషుతోను, తెళ్ళుగులోను నిమిత్తంలేకుండానే మెట్రిక్ పరీక్షలో 'పాస్' కావచ్చు. మరి సైన్యంలో ఈ రెండు 'సబ్జక్టులు' లేకుండా పని జరుగదు. ఇవి అవసరమని సైన్యం పట్టుబట్టటం గూడా పడుతుంది. ఇప్పుడు కనీసం హైస్కూలు విద్యనైనా సైన్యం తెలుసుకున్నట్లు యీ అభిప్రాయాన్ని గుర్తించింది. గుర్తించి, మెట్రిక్యులేషన్ పరీక్షలకు ఇంగ్లీషు విధిగా అవసరమని పుట్టి ప్రవేశపెట్టింది.

ఎక్కువమంది మనుష్యులు ఉన్నంత మాత్రంచేత సైన్యం సమర్థమైనదీ, పటిష్టమైనదీ కాజాలదు. సైన్యాన్ని పెద్ద విస్తరిస్తూ పోవడంవల్ల, అందులో ప్రమాణాలు పల్చబడటం గూడా జరుగుతుంది. ఇది మన సైన్యంలో గూడా జరుగుతోంది. దీనినిగూర్చి ఏమిచేయాలని యిప్పుడు గట్టి ఆలోచనలు జరుగుతున్నాయి. అంతేగాక, తగినంత శిక్షణను సైన్యంలోనివారికి యిచ్చినంతమాత్రంచేత, ఎత్తయిన ప్రదేశాల్లో ఉండగల శక్తి, అచ్చట ఉండి పోరాటం సాగించగల శక్తి, వారికి అలవరచినంత మాత్రంచేత పని జరిగినట్లు కాదు. వారికి అయుధాలు కావాలి. పరికరాలు కావాలి. సరఫరాలు జోరుగా సాగేందుకు ఏర్పాట్లు జరగాలి. ఈ ఎత్తయిన ప్రదేశాల్లో కొన్ని ప్రదేశాలు ప్రపంచంలోకెల్లా దుర్గమమైనవనీ, రూక్షమైనవనీ ఉన్నాయి. అందువల్ల సైనిక పేర్కొన్న సమస్యలు ప్రధానమైనవే తోస్తున్నాయి.

రెండు సంవత్సరాల క్రిందటి కంటే, భారతసైన్యం ఇప్పుడు ఎంతో బాగా సజ్జితమై ఉంది. పరికరాలు, ఆయుధాలు మొదలైనవాటికి సంబంధించిన విధానం గూడా ఒక ప్రణాళిక ననుసరించి అమలుజరుపబడుతోంది. మళ్లీ మన సైన్యం, ఉన్న దుస్థితులు లేకుండా ఆకాశాన్నంటే పర్వతాల్లో యుద్ధాన్ని పాల్గొనవలసిన పరిస్థితి ఏర్పడదు. రవాణా సౌకర్యాలు, ఎంతో బాగుపడ్డాయి. నమ్మకంగా పనిచేస్తాయని విశ్వాసం ఏర్పడింది. సరిహద్దుల్లో రోడ్ల నిర్మాణం, నానాటికీ విస్తరింపబడుతున్నది. రాళ్లేనేమి, నైవిధ్యంలో నేమి, పక్షులు బ్రహ్మాండంగా కొనసాగుతున్నాయి. ఒక చిన్న ఉదాహరణ చెపుతాను. నీపాలోగాని, లడక్‌లో గాని, శీతాకాలంలో ప్రతి సైనికునికి, రోజుకు మూడు లీటర్ల కిరసనాయిలు కావలసి ఉంటుంది. ఇది యిట్లా ఉండబట్టే సైన్యం తాలూకు 'సర్వీసు' విభాగాలను రెట్టింపు చెయటం జరిగింది. ఇది యిట్లా జరిగిందని ఆశ్చర్యపడవలసిన అవసరంలేదు.

స్కంధావార నిర్మాణ వ్యవహారాన్ని క్రమబద్ధం చయటం గూడా సైన్యంలోకి పటిష్టీకరణకు ముఖ్యమైన ఉపాధ్యాయకాలాల్లో ఒక విషయం. తూర్పు రంగంలో కొత్త స్కంధావారాన్ని ఏర్పాటు చేశారంటే చాలదు. ప్రాంత కార్యాలయాలు, ఉప ప్రాంత కార్యాలయాలు—వీటి అన్నింటిని గూడా పునర్వ్యవస్థీకరించవలసి ఉంటుంది. ఇప్పుడు ప్రాంతీయ సంబంధమైన బాధ్యతలను, ఎత్తులకు, వ్యూహ రచనలకు సంబంధించిన బాధ్యతలను విడమరిచి కేటాయించటం జరిగింది. స్పష్టపరచటం, విశదపరచటం జరిగింది.

అగ్రశ్రేణిలో ఒక సైనికుడు ఉన్నాడను కోండి. అలాని వెనుక కొంతమంది సైనికులను అండగా నిలవవలసి ఉంటుంది. రెండేళ్ల క్రిందట, నిలువుకున్న మనుష్యులకన్న తక్కువ మంది మనుష్యులను యిప్పుడు, అండగా నిలిపిన, పని పూర్వంకన్న ఎంతో సుష్టుగా జరిగే అవకాశం ఏర్పడింది.

ఈ పరిస్థితిని సాధించటానికి భారత దేశం, చైనా అనుసరించినటువంటి క్రూరమైన పద్ధతులను, అమానుషమైన పద్ధతులను అనుసరించకుండానే, సాధించవలసిన పనిని సాధించుకో గలిగింది. చైనా సైన్యంలో వ్యాధిగ్రస్తులకు, వ్రణగ్రస్తులకు, సేవ చేసేందుకు, వైద్యసంబంధమైన పటాలాలే లేవు లేవు. పైగా చైనా పటాలాలు పూర్తిగా న్యూనసజ్జితాలైన పటాలాలు కొన్ని, 'ఫింగనేతో' క్రింద ఏర్పాటు చెయబడటం కూడా ఉంది. భారతసైన్యానికి యీ దురవస్థ లేదు.

* * *

పదాతి సైన్యంలోకి మనుష్యులను సేకరించటం కొంత కష్టమైన విషయంగా ఉన్నదని సైన తెలుసుకున్నాము. విమాన బలం ఉండంటే అందులోకి మంచి సాంకేతిక నైపుణ్యం కలవాళ్లు కావలసి ఉంటారు. ఇటువంటి యిబ్బంది ఉన్న, విమానబలంలోకి ఎటువంటి కష్టమూ లేకుండానే మనుష్యులూ, 'ఆఫీసర్లూ' లభ్యమైనారు. ఇందుకు ఒక కారణం—మన విమానబలం చిన్నది కావటం. విమానబలం చిన్నది కాబట్టి, అవసరాలు కూడా స్వల్పమైనవిగా ఉంటాయి. ఇంకొక కారణం కూడా ఉంది.

విమానబలంలో 'కమిషన్డ్' ఉన్నాయంటే వాటిల్లోకి తీసుకునేవాళ్లకు ఏదేనా ఉండదు. విమానబలంలో అన్నీ "రెగ్యులర్ కమిషన్లు" యివి మనుష్యులను ఆకర్షిస్తాయి. "ఎమర్జన్సీ కమిషన్లు" కన్న, యీ 'కమిషన్లు' కు జనం ఎక్కువగా ఎగబడతారు. చైనావల్ల ప్రమాదం, ఉన్న తీరులోనే కొనసాగుతున్నది కాబట్టి, 'ఎమర్జన్సీ కమిషన్లు' ను గూడా శాశ్వతం చేయకపోవటానికి కారణం కనిపించదు.

విమానబలంలో 45 స్క్వాడ్రన్లను నిర్మించాలన్నది లక్ష్యంగా ఉంది. ఈపని సంతృప్తికరంగా కొనసాగుతోంది. చైనా, భారతదేశాల మధ్య, సంఘర్షణ దృష్ట్యా మనం, మన విమాన బలాన్ని సుశిక్షితం చేసుకొనటం, అధునాతనమైన విమానాలను ఉపయోగించటంలో తర్ఫీదు యివ్వటం, చాలా ముఖ్యమైన విషయంగా కన్పిస్తోంది. ఇట్లా చూస్తే, కొత్తరకం విమానాలను సుతిమెత్తని ఆయుధాలను, యిప్పటికే యిప్పుడుగా సమకూర్చుకోవడంకన్న, లేదా కొనడం అతి ప్రధానమైన విషయమై తేలవస్తున్నది.

ఇక్కడ న అర్థం, ఆయుధాలు, పరికరాలు ముఖ్యం కాదని కాదు.

'ఎఫ్—104' రకం విమానాలు మనకు లభ్యం కావనుకుందాము. అప్పుడు, 'హెచ్ ఎఫ్—24' రకం విమానాలతోను 'మిగ్—21 రకం విమానాలతోను, 'మాంచి' విమానబలాన్ని నిర్మించుకోవటం అవశ్యం ఎంతమాత్రం కాదు. మేము యిక్కడ నక్కి చెప్పదలచుకున్న విషయం ఇదే. అంటే పరికరాలు మొదలైనవి అక్కరలేదని కాదు.

రష్యాలో సద్యో నిర్మితాలైన 'మిగ్' విమానాల తాలూకు మొదటిబట్టు, ఏప్రిల్ నాటికి భారతదేశం దేరుకోవలసి ఉంటుంది. ఇవివస్తే భారత విమానబలాన్ని ఆధునికం చెయటానికి పెద్ద సహాయం లభించినట్లవుతుంది. ఇప్పుడు మనవిమానబలంలో ఉన్నవిమానాలు చాలావరకు, తుక్కు విమానాలు. వాటిని తీసివేసి కొత్తవిమానాలను ప్రవేశపెట్టవలసి ఉంది. ఇదే ఇప్పుడు పెద్దసమస్య. ఈ విషయాన్ని గురించే లండన్‌లో శ్రీ చవాన్ చర్చలు సాగించారు. ఈ చర్చల ఫలితాలేమిటో తెలుసుకోవాలని దేశమూ, భారతవిమానబలమూ గూడా ఉద్విగ్నులౌతున్నాయి.

ఇదిట్లా ఉండగా హిమాలయపు పరిహద్దుల్లో 'రాడార్' ఏర్పాట్లుప్రారంభమైనాయి. ఇంకో 12 నెలల్లో ఇవి సుమట్ట ఉపయోగానికి వస్తాయి.

* * *

భారత రక్షణ వ్యవహార నిర్మాణాలలో నొక్కజాలానికి సాపేక్షత్యాల్పప్రాధాన్యం ఇవ్వబడుతోంది. ఇది ఆశ్చర్యానికి విషయం గానవసరం లేదన్న భావం ఒకటి ఉంది. చైనావల్ల వచ్చేప్రమాదం అంతా భారతదేశానికి భూమిమీద, గాలి మీదేనని అనుకుంటూ వచ్చారు. కాని చైనా నౌకాబలం అంతా పాకిస్థాన్ సింధుశాఖలో బంధితమై ఉన్నా కొద్దిమాత్రపు జలాంతర్గాములను హిందూ మహాసముద్రమీద ప్రయోగించి, ఒకప్పుడు పశ్చిమదేశసముద్రంలో ఇటలీజలాంతర్గాములు ఎంతగోల చేశాయో అంతటి పోలు చైనా చేయగలదని ఇటీవలనే అర్థం అవుతూ వచ్చింది. ఈ కారణాన్ని పురస్కరించుకుని శ్రీ చవాన్, లండన్‌కు వెళ్లినప్పుడు నౌకాబలం అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనను గూడా వెంటపెట్టుకుపోయారు. మజగాండాక్ అభివృద్ధి, ఫ్రిగేట్ల నిర్మాణము, ఈ ప్రతిపాదనల్లో ముఖ్యాంశాలుగా ఉన్నాయి.

అయితే భారత నౌకాబలం విస్తరణకు ముందుకువచ్చిన సహాయం చెయాలంటే మనలో ఎంతగానో వైముఖ్యతతో పొలగుతున్న మిత్రరాజ్యాలకు, పదాతిబల, విమానబలాల అభివృద్ధికి ఎంతగానో సహాయం చేయటానికి ముందుకువచ్చిన మిత్ర రాజ్యాలకు సహాయం చేయటం సాధ్యంకాకపోవచ్చునని, ఆ సహాయం అనుకున్నంత 'ఇదిగా ముందుకు రాకపోవచ్చునని అభిజ్ఞులైనవారికి తెలుసు. బ్రిటన్, అమెరికా, రష్యా, కెనడా, యుగోస్లావియా, ఆస్ట్రేలియాలు మనకు పదాతిబల విస్తరణలోనూ, విమానబల విస్తరణలోను, ముందుకువచ్చి తోడ్పడటానికి ఎంతో ఔత్సుక్యాన్ని ప్రదర్శిస్తున్నాయి. కాని నౌకాబల విస్తరణ విషయంలో ఈ రాజ్యాలు ఇంతటి ఔత్సుక్యాన్ని ప్రదర్శించకపోవచ్చు.

ఈ రకమైన అభిప్రాయం ఏర్పడటానికి కారణముంది. పాశ్చాత్య రాజ్యాల్లో ప్రధానమైన అమెరికా, బ్రిటన్‌లు భారతదేశం పరిహద్దుల పరిధులలో పటిష్ఠం కావాలని పట్టుదలగా ఉన్నాయి. దూర ప్రదేశాలకు చొచ్చుకొని పోగల నౌకా బలాన్ని భారతదేశం పెంపొందించుకోవటం వారికి ఇష్టం లేదు. ఈ ప్రాంతంలోని సముద్రాలపై రక్షణ చర్యల నిర్వహణ, అమెరికా సప్తమ నౌకాదళము, రాయల్ నౌకాదళాలు ప్రత్యేక హక్కు భుక్తంగా పరిగణించబడుతున్నట్లు పేర్కొనబడుతున్నది. శ్రీ చవాన్, ఇటీవల మాస్కో దర్శించినప్పుడు, భారతదేశం, నౌకాబల విస్తరణకు ఎంత సాధన సామగ్రిని కోరితే అంతా ఇవ్వటానికి సోవియట్ యూనియన్ సంసిద్ధత వ్యక్తపరిచింది. అయితే అప్పుడు భారతదేశం ఆలోచన ఇంకోవిధంగా ఉండటం జరిగింది. చవ్యన్‌లతో తిరిగి చర్చలు ప్రారంభించముందు, బ్రిటిష్ సహాయం రాబట్టటానికి ఎంతవరకు సావకాశం ఉన్నదీ తెలుసుకోవాలని అప్పట్లో నిర్ణయించటం జరిగింది.

న్యూఢిల్లీలోని నిపుణులలో ఒక అభిప్రాయం ప్రబలంగా వెలిబడుతున్నది. భారత నౌకాబలంలో ఇప్పుడున్న చాలా భాగం నౌకలను తొలగించి, వాటిస్థానే పరిణత పటిష్ఠము, ఆధునికము అయిన నౌకలను తక్షణం ప్రవేశపెట్టాలనీ, అంతేకాకుండా భారత నౌకాబలం త్వరలో ఒక జలాంతర్గాముల దళాన్ని గూడా సేకరించుకోవాలనీ ఈ నిపుణులు సూచిస్తున్నారు. మన నౌకలు సముద్రాలమీద విహరించేటప్పుడు ఎప్పటికప్పుడు ఇంధనాన్ని సరఫరా చేయటానికి వీలుగా ఒక టైల వాహక నౌకను గూడా అమర్చుకోవటం అత్యవసరమని ఈ నిపుణులు భావిస్తున్నారు. దీనివల్ల నౌకలు చమురుకోసం మళ్లీ అంతదూరం స్థావరానికి తిరిగి రావలసిన అవసరం తప్పుతుంది.

చైనా, పాకిస్థాన్ ముప్పు అట్లా ఉండగా, ఇండోనీషియా ఉన్నట్టుండి హటాత్తుగా తన నౌకాబలాన్ని బాగా పెంపు చేసుకోవటం, మనం ముఖ్యంగా గమనించవలసిఉంది. మన నౌకాబల వ్యూహాన్ని వ్యవస్థీకరించుకునేటప్పుడు ఈ సంగతిని ఎంత మాత్రం విస్మరించరాదు. జకార్తా జగడ గొండి తనం ఈ అభిప్రాయానికి మరింత వూతాన్ని ఇస్తున్నది. ఇండోనీషియాకు 16 జలాంతర్గాములు ఉన్నాయి. వీటిని రష్యా సమకూర్చింది. ఇవి ఇండోనీషియా నౌకా బలంలో భాగాలుగా ఉన్నాయి. ఈ నౌకా బలం అప్పుడే బ్రిటిష్ నౌకా బలంతో తలపట్టుకు దిగుతోంది. ఇండోనీషియా తీర ప్రాంతానికి చెందిన సముద్రంలో 'ఇంతభాగం మాదని' ఏకపక్షంగా జకార్తా ప్రకటించింది. దానితో తగాదా ఆరంభమైంది. బ్రిటిష్ నౌకాంతో ఇండోనీషియా చెలులు, చెలులూ కలిసింది. ఇక్కడ మనం విస్మరించరాని విషయం ఒకటి ఉంది. ఇప్పుడు హిందూ మహా సముద్రం ఉంది. దానికి 'ఇండోనీషియా మహా సముద్రం' అని పేరు పెట్టాలని జకార్తా కోరుతోంది. మనం ఏదేనా ఆలోచన చేసినా, జకార్తా ఈ కోరికల లక్షణాన్ని మరిచిపోకూడదు. ఇంకో విషయం గూడా ఉంది అండమాన్, నికోబార్ దీవులు ఉన్నాయి. భారత ప్రధాన భూభాగానికి ఈ దీవులు 700 వైళ్ల దూరంలో ఉన్నాయి. ఇండోనీషియా ప్రధాన భూభాగానికి ఈ దీవులకు మధ్య ఉన్న దూరం 87 వైళ్లు. అందుచేతనే మనం 'రిస్కాత్ జాగ్రత, జాగ్రతో' గా ఉండవలసి ఉంది.

—స్టేట్స్‌మన్ సౌజన్యంతో]

దినఫలం

30-11-1964 సోమవారం

[శక సం॥ 1886 మార్గశిరమాసం 9]

మేషం :
(అశ్వి, భర, కృ 1 పా)

ఈ దినం ఉదయం అంత బాగా ఉండకపోయినా, పొయుంత్రానికి అన్ని వ్యవహారాలు అనుకూల పడగల సూచనలు ఉన్నాయి. స్వతంత్రం చేసే వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. కుటుంబ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరుతాయి. భరణి నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

వృషభం :
(కృ 2,3,4 పా, రోహి, మృ 1, 2 పా)

మీరు ఇదివరకు జరిపిన వ్యవహారాల్లో లాభాలు కలిగించే పరిస్థితులు ఏర్పడవచ్చును. పొరపాటులో కూడిన వ్యవహారాల్లో నష్టాల రాగల సూచనలు ఉన్నాయి. ఉద్యోగంలో మీ మంచితనం రాణించదు. ఆరోగ్య సూచనలు ఉన్నాయి. వృత్తికా నక్షత్ర జాతకులు చాలా జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మిథునం :
(మృ 3,4పా, ఆర్ద్ర, పున 1,2,3 పా)

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా నెరవేరితాయి వృత్తిలో నూతనావకాశాలు లాభించడానికి అవకాశాలు ఉన్నాయి. అవసరమైన వాదప్రతివాదాల్లో చిక్కుకోనే ప్రమాదం ఉంది. వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు. మృగశిర నక్షత్ర జాతకులకు మాత్రం అంత బాగా ఉండదు.

కర్కాటకం :
(పునర్వసు 4 పాదం, పుష్యమి, ఆశ్లేష)

ఈదినం అన్ని వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. వ్యాపారంలో మోసగాళ్లకు లోనై పోవడం వలన వ్యయప్రయాసలకు గురికాగల సూచనలు ఉన్నాయి. ప్రయాణం మూలంగా కొంచెం శ్రమమీద కార్యసాధన జరగవచ్చును. పుష్యమీ నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

సింహం :
(మఘ, పుబ్బ, ఉత్తర 1 పా)

వృత్తి వ్యాపారాల్లో అదాయం మామూలుగానే ఉన్నా అనుకూలత మాత్రం బాగా ఉంటుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు స్వల్పంగా లాభించవచ్చును. మిత్రులకు సంబంధించిన వ్యవహారాల్లో అనుకూల వార్తలను వింటారు. పుబ్బా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉండవచ్చును.

కన్య :
(ఉత్తర 2, 3, 4పా, హస్త, చిత్త 1, 2పా)

ఆర్థిక వ్యవహారాల్లో అనుకూల పరిణామాలు కలగడానికి అవకాశం ఉంది. సాంఘిక కార్యక్రమాల్లో మీ ప్రాముఖ్యత బాగా పెరుగుతుంది. కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. అరుంకారి వస్తువులను కొంటారు. చిత్తా నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

తుల :
(చిత్త 3,4పా, స్వాతి, విశా 1,2,3 పా)

ఈ దినం ఉదయం కొన్ని చికాకులు కలిగినా రానురాను అనుకూల పరిస్థితులు దోహదపడతాయి. అవసరమైన డబ్బు చేతికి వచ్చే వరకూ సమ్మదానికి వీలులేదు. ద్యోగంలో అధికారుల ఆదరాభిమానాలు లభిస్తాయి. విశాఖా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉండవచ్చును.

వృశ్చికం :
(విశా 4 పా, అనూ, జ్యే)

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలకు ఆకస్మికంగా ఆటంకాలు కలగగల సూచనలు ఉన్నాయి. మీకు అంతగా ఇష్టం కాని వ్యక్తులతో వ్యవహరించ వలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇతరుల వ్యవహారాల్లో ప్రమేయం కలుగుతుంది. అనూరాధా నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

ధనుస్సు :
(మూల, పూషా, ఉషా 1 పా)

వృత్తి వ్యాపారాల్లో మీ ప్రయత్నాలు ఫలించగల సూచనలు ఉన్నాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు కూడా అనుకూలంగా ఉండవచ్చును. బంధువుల వ్యవహారాల్లో సంతోషకరమైన వార్తలను వింటారు. మూలా నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండక పోవచ్చును.

మకరం :
(ఉషా 2, 3, 4 పా, శ్రవ, ధని 1, 2 పా)

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు మామూలుగా జరిగి పోగలవు, గాని భారీ యెత్తున చేసే వ్యాపారాల్లో అనవసరమైన శ్రమకు గురికాగల సూచనలు ఉన్నాయి. రాజకీయ వ్యవహారాల్లో కొంత ఆందోళన కలగవచ్చును. కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరగగలదు. పుణ్యకార్యాలు చేస్తారు. ధనిష్ఠా నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

కుంభం :
(ధని 3,4,పా, శత, పూభా 1, 2, 3, పా)

ఆర్థిక వ్యవహారాలు ఇదివరకటి కంటే బాగా ఉంటాయి గాని ఉద్యోగంలో మీ పరిస్థితి అంత బాగా ఉండక పోవచ్చును. దూరప్రయాణాలు చేయడం మంచిది కాదు. కుటుంబ సంతోషం లభిస్తుంది. పూర్వాభాద్ర నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉండవచ్చును.

మీనం :
(పూ భా 4 పా, ఉ భా, రేవ)

ఈ దినం ఉదయం సామాన్యంగా ఉన్నా సాయంత్రానికి వృత్తి వ్యాపారాల్లో చికాకులు తొలగవచ్చును. బంధువుల వ్యవహారాల్లో ఆందోళన కలిగించే పరిస్థితి కలుగుతుంది. నూతన వ్యవహారాలు ప్రారంభించడానికి సమయంకాదు. ఉత్తరా భాద్ర నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

—మహేష్]

విశాఖజిల్లాలో మధ్యరకం ఇరిగేషన్ ప్రాజెక్టులు

కేటాయింపు మొత్తం పెంచేందుకు ముఖ్యమంత్రి సంసిద్ధత: మంత్రి అప్పారావు వెల్లడి

(స్వకీయ విలేకరి)

విశాఖపట్నం, నవంబరు 24 : విశాఖపట్నం జిల్లాలో మధ్యరకం మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణార్థం చేసిన కేటాయింపు మొత్తమును రు. 45 లక్షల నుండి రు. 65 లక్షలకు పెంచడానికి సిద్ధపడినట్లు ముఖ్యమంత్రి తమతో చెప్పారని మద్య నిషేధశాఖామంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు చెప్పారు.

అన్ని శాఖలకు సంబంధించిన జిల్లా అధికారుల సభలో మాట్లాడుతూ, ఇతర సర్కారు జిల్లాలతో సమాన ధోరణి రావడానికి వీలుగా విశాఖజిల్లాకు మైనర్ ఇరిగేషన్ వనర్ల మరమ్మతులకు అవసరమైన సహాయమంతా చేయబడుతుందని కూడా ముఖ్యమంత్రి తమతో అన్నారని మంత్రి శ్రీ అప్పారావు అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్న

ఆహార ధరలను అదుపు చేయడంలో ప్రభుత్వ వైఫల్యం

అవిశ్వాస తీర్మానంపై చర్చలో పిల్లలపూరి వెంకటేశ్వర్లు విమర్శ

హైదరాబాద్, నవంబరు 28: ఆహార ధాన్యాల కొరతకు ప్రధానకారణం సంపత్తిలో తేడావచ్చి, ఆదికలలాటు జరుగుటం ప్రభుత్వము పన్ని కుంటు పరిధిలోకి తీసుకుని ప్రజలకు పంపిణీ చేయడమని ప్రజారోగ్య వాయుశాఖ మంత్రి పి. వెంకటేశ్వర్లు అన్నారు.

అవిశ్వాస తీర్మానంపై చర్చకు సమాధానం చెప్పుచూ ఆయన పై విధంగా చెప్పారు: (పిత్రి ఉపన్యాసము కొంత నిన్న ప్రచురించబడింది).

"కేంద్ర ప్రభుత్వము కొన్ని పరుగు బియ్యానికి పిన్నిముంచింది. మిల్లు యజమానుల సంఘాలవారు విజయవాడలో సమావేశం లో లవోరమంత్రి ఆదివరకు చెప్పారు. రు. 58 నిర్ణయించిన అక్కడ ధరను రు 64 వరకు పెంచారు. బ్యూరోక్రసీలోని తినుకొనని, వాళ్ళపై చర్య తీసుకోకుండా చూస్తామని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు చెప్పారు. కరిదిద్దరలకు రాష్ట్రసంతలో ప్రదర్శనములు జరిగినవి. మార్కెట్టులోనే కాల్పులు జరిపారు. ఆ ప్రాంత శాసనసభ్యుని ఎడ అసహ్యమైన వైఖరిని పోలీసులు ప్రదర్శించారు. న్యాయమైన, నిష్పాక్షికమైన విచారణ జరిపించాలి. గుంతకల్లులోగాడా ఆ పోర పదార్థాలు దొరకక బాధపడుతూ ప్రదర్శన చేస్తే, కాల్పులు జరిపారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు మాయపడటంలేదు, పైగా ప్రదర్శకులపై కేసులు పెడుతున్నారు. దొంగ లారీలు కనిపించినా ఉద్యోగాలు జేబులో డాబ్బులు వేసుకొని లారీలను పోనిస్తున్నారు. అధికారులాధికారులు ఎంతమందిపై చర్యలు తీసుకున్నారు.

'ముఖ్యనట్టణాల్లో రేషనింగ్ పెట్టాలనే ఒక ప్రతిపాదనవుంది. ప్రభుత్వ సంస్థల ద్వారా సరఫరాచేయడంవల్ల సరఫరా సరిగా జరగదని, రేషనింగ్‌కూడదని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు చెప్పారు. సరియైన ధరలకు అమ్మించడానికి అఖిలపక్ష సంఘాలు ఏర్పాటు చేయమని మేము ఆడిగితే ఆహారమంత్రి వ్యాపారస్తుల సంఘాలను ఏర్పాటుచేశారు. ధాన్యం కళ్ళములో వుండగా ఆహార ధాన్యాలను ఇలా ఎందుకుకొన్నారు? కృష్ణా, ఖమ్మం వంచదారకు రెండురూపాయలుకట్టిస్తున్నారు. యిస్తే రాష్ట్రం రు 2.70 పైసలు ఎందుకు ఇస్తున్నది. ఇక్కనుకి, గుత్త ప్రధానముగాగల నిజామాబాద్ సిండికేట్‌లు అభిమానిస్తున్నారు, ఖండసారి చక్కెరబస్తాకు వారు రు 130లు లాభము పొందుతున్నారు. గోధుమలు అంటే. అల్లాగే గుంటూరులో ఒక ప్రత్యేకసంస్థవుంది. మంగళగిరినుంచి మరగా బియ్యం రవాణా జరుగుతూ ఉండగా అరువేసినా ఇంతవరకు చర్య తీసుకోలేదు. గోధుమలు, బియ్యం, వంచదార విషయంలో ఒక్కేవ్యక్తి ప్రాధాన్యముగల నిజామాబాద్ సిండికేట్‌నే ఎందుకు అభిమానించాలి.

'బంజరుభూముల స్వంతకము విషయంలో ప్రభుత్వవిధానము తృప్తికరముగా లేదు. పాపు చేసినవారువుంటే అపరాధ సుంకాలు వేశారు. మూడవ ప్రణాళికలో మనం 38 కోట్ల రూపాయలు వేయవలసివుంటే 55 కోట్ల రూపాయలవరకు వేశారు. భూమిశిస్తు. అధికపన్ను ఫత్యాగ్రహములో 20 వేలమంది పాల్గొన్నారు. 1500 మంది మూడు నెలలవరకు శిక్షలు పడ్డాయి.

'నాల్గవప్రణాళికలో రు 60 కోట్లు పన్నులు వేయాలని ప్రభుత్వము ఆలోచిస్తున్నది. ఇది ఏవిధంగా చేస్తారు. రు 200 కోట్లు అధిక ధరలవలన రైతులుకు వచ్చిందని చెపుతూ వారి నెత్తిన చేయి ఎల్లాపెట్టాలని ఆలోచిస్తున్నారు. నిజామాబాద్ సిండికేట్ లాంటి అన్యాయమైన సంస్థలు వృద్ధిలోకి వస్తూవుంటాయి. బస్సులవాళ్ళు కరవుభత్యము పెంచమని అడిగితే ఎవిలోపెట్టి నడుపుతామంటారు. జీవనప్రమాణసూచికి అధికధరలకు లంకెపెడతారా పెట్టరా? ప్రభుత్వము విధాన స్వామ్య దృష్టిగాని అంతకు భిన్నమైనదిగాదు. ఒక్క దొంగవ్యాపారస్తుని ఇంతవరకు శిక్షించారా? 59 నుంచి 64 వరకు 40 సాయంత్రం ధరలు పెరిగాయి. కీలకమైన పరిశ్రమలు జాతీయంచేశారు. కోటీశ్వరులపై పన్నులు వేయారా. పెంటు, కుంటువున్నవానిపై ఎంతని వేస్తారు.

"నాగార్జునసాగర్‌కు జరిగే దుర్వ్యయమును ఆపితే సిబ్బంది జీతాలు పెంచగలము. 14 పరిశ్రమలలో వేలసంఖ్యలో సిఫార్సులు వచ్చినా వాటిని అమలుజరపడములేదు. కనీస వేతనాలు కొన్నిచోట్ల నిర్ణయించారు. అది అన్యాయంగా వున్నాయి. ఏకతనవ్యాపారాలను మార్చవచ్చు.

"జాతీయం చేయడానికి కార్పొరేషనుల స్థాపనకు తేడావుంది. గనుల కార్పొరేషనులో జంగిన బ్రదర్సుగురుగుర్చి చర్చతీసుకోమన్నాను, ప్రభుత్వము విమర్శించినట్లు కనిపించదు. కార్పొరేషన్‌లో దుబారా జరుగుతోంది.

"మంత్రులను భాగాలువున్న సందర్భాలలో ప్రభుత్వమోయం ఎందుకు వెళ్ళాలో ఆలోచించాలి. నెల్లూరు, తిరుపతి, హైదరాబాద్‌లో అల్పాంటి పరిశ్రమలు వున్నాయి నెల్లూరులో ఒక పరిశ్రమలు అర్థ డెబ్బయివేలు లేదుకున్నారని అంటున్నారు. ఇది సబబేనా? గుంటూరులో అఖిలభారత కాంగ్రెసు సభలు జరిగాయి. అక్కడ రోడ్లు బాగున్నవడతాయని అనుకున్నాం. వింతగట్టు పైనా, తాటి చెట్టుపైనా కాంగ్రెసు జండా లేదా? పి. డబ్ల్యు డి జరిగిన అక్రమాలు చెప్పలేదన్నారు. శాసనసభ్యుడుగా వున్న నాకు నీరు యూనిక్ కాంగ్రెస్ ప్రారంభం కాబోయ్యు ఈ రోజున బొంబాయిలో జరిగిన ఉదయంనాల్గు పేషనిక్ క్రైస్తవ దేవాయాలు భగవంతుని సేవకు అంకితం చేయబడినాయి.

ముఖ్యమంత్రికి అజమాయిషీలేదు. నెల్లూరు జిల్లాలో జరిగినట్లు అవేళోట మంత్రిగారి ఇష్టప్రకారం పోలీసుస్టేషనులోకి ప్రభుత్వానికి రు 50 నేటు సప్లయి వచ్చింది. మంత్రి ఇష్టప్రకారమే పనులే జరుగుతున్నవని, సమావేశములో ఇట్టి రు ఏపే ఇంజనీర్లు అర్థులు గాకపోయినా. వారికన్న ఆనుభవము గలవారువున్నా వారి ఇష్టము వచ్చినవారికి ఇస్తారు. ఫ్రీలాన్సర్ ఇంజనీర్లుగా వచ్చిన వారిని నిబంధనలుమార్చి బ్యూరోక్రాట్‌లుగా ఎంజనీయరుగా చేస్తున్నారు. పి. డబ్ల్యు డి. లో ఒక శాఖలోవున్నవారిని సమాన్ ఇచ్చినకు పురోశాఖకు ఎందుకు మార్చాలి. సమాన్ ఇవ్వడానికేదా? ఒక వ్యక్తికోసము 10 నుంచి సీనియారిటీ ఎందుకు తీసివేయాలి. 123 మంది అసిస్టెంట్ ఇంజనీర్లు ఉద్యోగము క్రమబద్ధము చేసేటప్పుడు ఒక పద్ధతి లేదు. రాజకీయ బాధితులనో, బంధువులనో చేస్తున్నారు.

"నాగార్జున సాగర్ మనకు గర్వకారణమని అంటున్నారు. కాని ఏది ఎలా జరుగుతోంది? నాగార్జున సాగర్ దగ్గర 3 వ లేదేనా ఒక పొరంగం ఎక్కడో కూలిపోయిందని అంటున్నారు, ఎన్నడూ రానివరద వచ్చిందని అన్నారు. అది వాస్తవంకాదు. ఈ వంతెన సమానా ఏర్పాటుచేసిన వారెవరు? డాంకు దగ్గరగా మెట్టూరులో అనుభవం ఉండగా ఇక్కడ ఎందుకు కట్టారు? ఈ విధానాన్ని విచారించాలి. ఒకనాడు రాయి దొరకలేదని చెప్పి యిప్పుడు రాయిదొరికినదని డాంకడుగూంటే డాం నిలుస్తుందా? నాగార్జున సాగర్ కాల్వకు 70 లక్షల పనికి ఒక కంట్రాక్టరుకు రెండులక్షల ముట్టాచేలు ఎందుకు అదనంగా యిచ్చారు?

'నాగులేరు ఆక్వెడక్టు 30 లక్షలది. సరిగా పని జరుగుతోందా? లేదా? చూడవద్దా? కంట్రాక్టర్లుతో తగాదా వచ్చిందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్‌ను ఎందుకు మార్చాలి? ఈ వ్యవహారం విచారించాలి.

బ్రిటిష్ పౌండుకు ఇబ్బంది

లండన్, నవంబరు 28: పౌండు నేడు మళ్ళీ పడిపోవటం ప్రారంభించినదని ఇంగ్లాండు బ్యాంక్' దానికి ప్రాపుకావలసి వచ్చింది.

న్యూఢిల్లీ, నవంబర్ 27: భారత వాణిజ్య పరిశ్రమల మండలుల సమాఖ్య ప్రతినిధివర్గం విన్న ప్రధానమంత్రి శ్రీ శాస్త్రిని కలుసుకొని ఆహారం, నమ్మలు, పరిశ్రమల విధానం—సమస్యలనుగూర్చి చర్చలు జరిపింది.

బంగారు నియంత్రణ విధానాన్ని సడలించవలసిందని విన్నవించింది.

ఇటీవల పారిస్‌లోని ఒక నర్సింగ్‌హోంలో ఒక పోస్టుమేన్‌భార్య హానికోసాంబోర్ (27 సం)కు ఒకే కాన్పులో అయిదుగురు పిల్లలు - ఇద్దరు అమ్మాయిలు, ముగ్గురు అబ్బాయిలు- పుట్టారు. నర్సు వారిని అమితశ్రద్ధగా కనిపెట్టి చూస్తున్న దృశ్యం. (యు. పి. ఐ.)

పాకిస్తాన్‌లో ఎన్నికల నాటకం

కరాచీ, నవంబరు 28: పాకిస్తాన్‌లో అధ్యక్షుపదవికి జరిగే ఎన్నికలకు నామినేషన్ పత్రాలు వేయడం, అవి ఆమోదింపబడటంతో ఈ ఎన్నికలలో ఒక కొత్త నాటకం ఆరంభమైంది.

అధ్యక్షుడు ఆయూబ్ కు "తోడు"గా ముగ్గురు పాక్ మంత్రులుకూడా నామినేషనులు వేశారు. ప్రతిపక్షాల తరపున ఇట్లా తోడు నామినేషన్‌లు చాలా పస్తాయని అంతకుముందు అధికారపక్షంవారు ప్రచారం చేశారు. కాని దరఖాస్తులు తరపున మిస్ ఫాత్మా జిన్నాతప్ప ఎక్కువ దరఖాస్తులు వస్తేపక్షం తరపున వచ్చిన అన్ని దరఖాస్తులు ఆమోదింపబడినాయి. ఇందులో ఎందరు ఉప సంహరించుకుంటారో తెలియదు. పైగా అధికారపక్షం చేసిన ప్రచారం అధికారపక్షాన్ని కొట్టింది.

అధికారపక్షం తరపున నామినేషన్ పత్రాలు వేసిన వారిలో శ్రీ కె. విజేతాంగ మంత్రి శ్రీ భుట్టో కూడా వున్నారు. ఆ నామినేషన్ పత్రం ఆమోదింపబడినట్లు తెలిసిన వెంటనే ఆయన పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ "నేను గూడా పోటీచేసే అభ్యర్థినే" నన్న అర్థం వచ్చేమాటలతో తమ వైఖరిని విశదం చేశారు.

శ్రీ భుట్టో ఈమాటలు చెప్పినప్పుడు పాక్ అధ్యక్షుడు మంత్రి శ్రీ మహమ్మద్ షోయాబ్ కూడా ఆయన ప్రక్కనే వున్నారు. అప్పుడు శ్రీ భుట్టో మరికొన్ని ప్రశ్నలకు సమాధానం ఇస్తూ "నా విరోధియందు నేను ఏమి చేయదలచుకున్నదీ బహిరంగ పరచజాలను" అన్నారు.

శ్రీ షోయాబ్ మాత్రం "నేను చెప్పవలసింది ఏమీలేదు" అన్నారు.

శ్రీ షోయాబ్‌కూడా "తోడు" దరఖాస్తు చేశారు.

అయితే పాకిస్తాన్ సమాచారమంత్రి, అధికార ముస్లింలీగ్ కార్యదర్శి అయిన శ్రీ అబ్దుల్ షహీద్‌ఖాన్‌మాత్రం "అధికార అభ్యర్థి శ్రీ ఆయూబ్ ఖాన్ మాత్రమే" నన్నారు.

ఇప్పుడు నామినేషన్‌పత్రాలువేసిన ముగ్గురు మంత్రులమీద చర్య ఏదైనా గైకొనబడుతుందా అని అడగ్గా "వచ్చే ఆదివారందాకా ఉపసంహ్యాతులకు గడువు వుంది. అప్పటికి వీరు తమ అభ్యర్థిత్వాలను ఉపసంహరించుకోనపోతే, అప్పుడు వారినిగూర్చి ఏమి చెయ్యాలి అన్నసమస్య ఉదయిస్తుంది" అని శ్రీ షహీద్‌ఖాన్ సమాధానం ఇచ్చారు.

ఈ మంత్రులు ఉపసంహరించుకుంటారనే తాము ఆశిస్తున్నామన్నారు:

ఇప్పుడు ఈ "తోడు దరఖాస్తులను ఒక అడుకు వేయిస్తే, అవి ఇంకోవిధంగా పరిణమించగల లక్షణాలు ద్యోతకమౌతున్నట్లు తెలిసివచ్చినన్నది. ఈ మంత్రులు ఇప్పుడు తమ అభ్యర్థిత్వాలను ఉపసంహరించుకోని పక్షంలో శ్రీ ఆయూబ్‌ఖాన్ పోటీచేస్తున్న పదవికే, విరుగూడా పోటీ నిలుస్తున్నట్లు అవుతుంది.

ప్రతిపక్షంవారు "తోడు" నామినేషన్లను వేయిస్తారనే ఉద్దేశంతో పాకిస్తాన్ మంత్రివర్గం నవంబరు 25న సమావేశమై ఇద్దరు ముగ్గురు మంత్రులనుగూడా నామినేషన్లు వేయవలసిందిగా ఆదేశించాలని నిశ్చయించింది. కాని ప్రతిపక్షం తరపున కేవలం నామినేషన్‌పత్రం వేశారు.

ప్రతిపక్షంవారు అధ్యక్ష ఎన్నికలు త్వరలో జరగడం మంచిదనే అభిప్రాయంతో వున్నారు. అధికారపక్షం నల్గురు అభ్యర్థులను నిల్పడం ద్వారా, రాజ్యాంగంలో 'పరివేత' అంశాన్ని ఉపయోగించుకొని, ఈ ఎన్నికలు ఆలస్యం అయ్యేట్లు సాధ్యమైతే మిస్ జిన్నాను 'పరివేత వేసేట్లు" చూద్దామని ప్రయత్నం చేసిన లక్షణాలు వ్యక్తం అవుతున్నాయి.

పాకిస్తాన్ రాజ్యాంగంలో 167 సెక్షన్ ప్రకారం అభ్యర్థులను "పరిదం" నిమిత్తం పాక్ పార్లమెంటు, రాష్ట్రశాసన సభలు సమిష్టిగా సమావేశం కావలసి వుంది. శ్రీ అయూబ్‌ఖాన్‌ను మినహాయించి, ముగ్గురు అభ్యర్థులను తప్ప తక్కిన అందరు అభ్యర్థులు ఈ సమిష్టి సమావేశం "పరివేయ" వలసి వస్తుంది.

ఇది ఇట్లా వుండగా ప్రతిపక్ష నాయకులలో ఒకరైన మహమ్మదాలీ రావల్‌పిండీలో మాట్లాడుతూ ఈ "తోడు" నామినేషన్‌ల విషయంపై వ్యాఖ్యానించారు. మిస్ జిన్నాను "పరిపారవేయడానికి" వీలు కల్పించుకునేందుకు ముగ్గురు మంత్రులచేత అధికారపక్షం నామినేషన్‌లు వేయించిందన్నారు. అసెంబ్లీలలో అధికారపక్షానికి సంఖ్యాబలం వుంది.

83 లక్షలకు పైగా రెమిషన్

శాసనసభలో రెవెన్యూ మంత్రి వెల్లడి

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 28: పంటలు బాగా పండకపోవటంవల్ల 1963-64 లో రాష్ట్రంలో రైతులకు అనుమతింపబడిన రెమిషన్ రు 83,17,682 అని రెవెన్యూ మంత్రి శ్రీ యస్. రామచంద్రారెడ్డి నేడు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో శ్రీయుతులు పి. గాజగోపాలనాయుడు, సి. ఎ. నాయుడు, మరో యిద్దరు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా తెలుపజేశారు.

మరో ప్రశ్నకు సమాధానమిస్తూ ఆయన పసలీవంటలు 1370, 1371, 1372 విషయంలో రెమిషన్‌గా ప్రభుత్వం అనుమతించిన మొత్తాలు వరుసగా రు 18,04,291, రు 55,33,345, రు 69,76,665 అని చెప్పారు. ఆ ఫసలింకే సగం రెమిషన్ రూపంలో అనుమతించిన మొత్తాలు వరుసగా రు 8,23,011, రు 6,07,745, రు 5,85,679.

శ్రీ ఆర్. కె. వాసుదేవ మొదలియార్ మృతి

హైదరాబాద్, నవంబర్ 28: సికింద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌కు మొదటగా మేయరుగా ఎన్నికైన శ్రీ ఆర్. కె. వాసుదేవ మొదలియార్ మృతికి విన్న హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ సంతాపము తెలియజేసింది.

మేయరు శ్రీ యం. ఆర్. శ్యామారావు అధ్యక్షస్థానములో వున్నారు. శ్రీ మొదలియార్ మృతికి గౌరవసంతాపము తెలుపుతూ వున్న తీర్మానమును మేయరు ప్రతిపాదించారు. శ్రీయుతులు మూదం రామచంద్రయ్య, సయ్యద్ రహమత్ అలీ, రాంరావు డోకే, ఆర్. శంకరరావు, సూర్యనారాయణరెడ్డి (కాంగ్రెస్) వి. ఎస్. అశోకా [యు.డి.ఎఫ్] (సజీదుద్దీన్ [యు. సి. పి) గులాం గౌస్‌ఖాన్ (సుజి 5) శ్రీ జేపేంద్ర పురి గోస్వామి (సి. ఎస్. పి.) వివిధ రంగాలలో శ్రీ మొదలియార్ సేవలను కొనియాడారు.

పద్మశ్రీ ద్వారం వెంకటస్వామి నాయుడు మృతికి సంతాపము తెలుపుతూ మరొక తీర్మానము చేశారు. కర్నాటక సంగీతానికి వారి స్మృతి తీరనిలోటని తీర్మానములో పేర్కొన్నారు.

సభవారు రెండు నిమిషాలు మౌనముగా నిలబడి తీర్మానములను ఆమోదించారు.

అంతట మేయర్ సమావేశాన్ని శనివారానికి వాయిదా వేశారు.

కుజగ్రహం అన్వేషణ

అమెరికా యత్నం

వాషింగ్టన్, నవంబరు 28: కుజగ్రహం అన్వేషణకు అమెరికా నేడు "మారినర్-4" ను వదులుతోంది. భారత కాలమానం ప్రకారం రాత్రి 11 గంటల పైచిలుకు అనంతరం దీన్ని అంతరిక్షంలోకి వదులుతారు.



వక్రపు పద్ధతిన, యంత్రాలపై వేలువిధములైన, మరిరకం తాళాలు తయారుచేస్తున్న గోద్రెజ్ ఇప్పుడు మీ సైకిళ్ళను భద్రపరచుకొనడానికిగాను ప్రత్యేక రకమైన తాళం తయారు చేసింది.

గోద్రెజ్ పిన్-సిలిండర్ సైకిల్ తాళం

చిరకాలం మనగల నల్ల ఎనామెల్ పూత



CL 1/1262 (28 cm x 21 TGL.



క్రైస్తవ మహాసభ

బొంబాయిలో ప్రారంభం: ఉపరాష్ట్రపతి హితవు

బొంబాయి, నవంబరు 28: జాతివిచక్షణలేని, ఒకరి నొకరు అణగద్రొక్కటం, అసహనం లేని, సత్యం, న్యాయం, పరస్పరగౌరవం వర్ధిల్లే ప్రపంచ సామాజిక వ్యవస్థను సృష్టించటానికి అంతర్జాతీయ క్రైస్తవమహాసభ సహాయపడుతుందనే విశ్వాసాన్ని ఉపరాష్ట్రపతి డాక్టర్ జకీర్ హుస్సేన్ నేడు ప్రకటించారు.

బొంబాయిలో యూకరిస్టిక్ కాంగ్రెసు తొమ్మిదిరోజులసభలు ప్రారంభమైన కాస్సేపటికల్లా సభలో మాట్లాడుతూ ఉపరాష్ట్రపతి భారతదేశంలోని వివిధ సంస్కృతులకు ప్రాతినిధ్యం వహించే అన్నిప్రాంతాల ప్రతినిధులు ప్రపంచంలోని అన్నిదేశాలనుండివచ్చిన తమలోటి దేవభక్తులను ఇక్కడ కలుసుకోవటం సర్వజనావళులు, సర్వదేశాలమధ్య ఐకమత్యాన్ని పటిష్టంచేస్తుందని చెప్పారు.

లౌకికరాజ్యంగా ఉండటానికి భారత్ గర్విస్తున్నదని, ప్రత్యేకంగా ఏ మతంలోనూ దేశానికి ప్రత్యేకమైన సంబంధాలేమీలేవని, కాని అన్ని మతాలకు చట్టంక్రింద ఒకే హక్కులిరగొనవన్నిటికీ ఒకే మాదిరి హక్కులను యిస్తున్నదని దీని అర్థమని ఆయన అన్నారు.

కేథలిక్కుచర్చి అణుబాంబును తీవ్రంగా వ్యతిరేకిస్తున్న విషయాన్ని ప్రస్తావిస్తూ శ్రీ జకీర్ అణుబాంబునివ్వలో చిరకాలనూనవస్థమే నెట్టుతుందని కీర్తిశేషులైన ప్రధాని శ్రీ నెహ్రూ అంటూ ఉండేవారని స్మరణను తెచ్చుకున్నారు.

బొంబాయిలో నాల్గు చర్చిలు ప్రారంభం

బొంబాయి, నవంబర్ 28: అంధేరీలో యూనిక్ కాంగ్రెస్ ప్రారంభం కాబోయ్యు ఈ రోజున బొంబాయిలో నేటి ఉదయంనాల్గు పేషనిక్ క్రైస్తవ దేవాయాలు భగవంతుని సేవకు అంకితం చేయబడినాయి.

పోప్ పకు ఘన స్వాగతం

కామరాజ్ విజ్ఞప్తి

బొంబాయి, నవంబరు 27: భారత్‌కు పోప్ వచ్చినప్పుడు ఆయనకు భారతప్రజలు ఘనమైన స్వాగతం ఇవ్వాలని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ విజ్ఞప్తి చేశారు.

భారతదేశానికి పోప్ అంటూ రావడం ఇదే మొదటిసారిఅని, అందువల్ల ఒక్క గొప్ప సందర్భమైన అదేతగా ఆయనకు భారతీయులు అఖండస్వాగతం ఇవ్వాలని శ్రీ కామరాజ్ ఢిల్లీ పౌరులు జాతీయ సమైక్య మహాసభకు పంపిన సందేశంతో పేర్కొన్నారు.

పోతే ఢిల్లీకివచ్చిన వార్తనుబట్టి పోప్ పాల్ డిశంబరు 2 సాయంత్రం 5 గంటలకు బొంబాయిలో దిగనున్నట్లు తెలుస్తున్నది. పోప్‌తోగూడా మరో 14 మందితో ఆయన ప్రధాన అనుచర బృందంకూడా వస్తుంది.

కార్డినల్ గ్రేషియస్ విజ్ఞప్తి

బొంబాయి, నవంబర్ 27: రేపటినుంచి యునిక్కడ ప్రారంభం అవుతున్న, 38 వ 'యూకారిస్టిక్ కాంగ్రెస్'ను జయప్రదంచేయవలసినదిగా బొంబాయి ఆర్చిబిషప్ లెవేరియన్ కార్డినల్ గ్రేషియస్ విద్యావంతుల వారందరికీ విజ్ఞప్తి చేశారు.

భగవదారాధనకు సంబంధించిన యీ మహత్కార్యానికి ఆయన అందరిని ఆహ్వానించారు.

క్రైస్తవ మహాసభ

ఆంధ్రనుండి 12 వేలమంది హాజరు

గుంటూరు, నవంబరు 28: బొంబాయిలో జరుగుతున్న క్రైస్తవ మహాసభకు ఆంధ్రనుండి 12 వేలమంది హాజరుకానున్నారు. వీరు వెళ్లడానికి 5 ప్రత్యేక రైళ్ళు ఏర్పాటుచేయబడినవి, 2 రైళ్ళు గుంటూరుకే నిలుచువాడబడుతాయి. నెల్లూరు, మూడురైలు ఉదయంరు 1 వ తేదీన బయలుదేరుతుందని ఫాదర్ అరుళయ్య తెలియజేశారు.

ప్రస్తుతం రోజువున్న గుంటూరు బిషప్ అన్నాపెయిస్ మరో వారానికి వెళ్లనున్నారు. అక్కడనుండి గుంటూరు చేరుకుంటారని కూడా ఆయన తెల్పారు. (స్వ. వి.)

ప్రతి జిల్లాకు ఒక పాలిటెక్నిక్ లేదా వృత్తి శిక్షణ కేంద్రం

ముఖ్యమంత్రి ప్రకటన: ఉయ్యూరులో తిరిగి పాలిటెక్నికే ఏర్పాటు ప్రసక్తే లేదు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 27: సాంకేతిక విద్యాసౌకర్యాలు కల్పించే దృష్టితో ప్రతి జిల్లాకు ఒక పాలిటెక్నిక్ లేదా పారిశ్రామిక వృత్తి, శిక్షణసంస్థ విధిగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిశ్చయించినట్లు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు శాసనసభలో ఒక ప్రశ్నకు విద్యామంత్రి తరపున సమాధానమిస్తూ వెల్లడించారు.

ఈ నిర్ణయం ప్రకారంచూస్తే కృష్ణాజిల్లాకు సంబంధించినంతవరకు విజయవాడలో ఇప్పటికే ఒక పాలిటెక్నిక్ కలదు గనుక దీనికి ఉయ్యూరులో మరొకటి ప్రారంభించే ప్రసక్తే లేదని స్పష్టంచేశారు.

శ్రీ ఎ. సత్యేశ్వరరావు తదితరులు ప్రశ్నకు జవాబిస్తూ ముఖ్యమంత్రి 1963 వేలో సమావేశమయిన కేంద్రవిద్యామిషయాల సలహా మండలి సెకండరీ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు మొత్తం 220 రోజులు, బోధనా కాలం 1200 గంటలు, పుండితిరాలని సిఫార్సుచేసిందని చెప్పారు. కళాశాలల పని రోజులు 180, సెకండరీ పాఠశాలలో 200, ప్రాథమిక పాఠశాలలో 220గా పుంటాయనవని, చాలా ఒక్క సెకండరీ పాఠశాలల విషయంలో మాత్రమే 220కు ఈ విద్యాసంవత్సరాన్ని పెంచడం జరిగిందని తెలిపారు. ఉపాధ్యాయులెవరిస్థ ఈ పద్ధతికు వ్యతిరేకత తెలుపుతున్నారు. ఇంకోప్రశ్నకు సమాధానమిస్తూ ఆ బాలిక అల్పసంఖ్యాకులు 4500 గ్రామాలు సమీపంలోని ఇతర పాఠశాలలకు దూరంగా ఉన్నాయని తెలుపుతూ ఇప్పుడు గూడూరు స్కూలు మరో ఆరు పాఠశాలలు ఏర్పాటుచేయడం జరుగుతుందని తెలిపారు.

22 వేల గ్రామాలు మంజూరైందని, ఇతర భారతప్రభుత్వ గ్రాంట్లేమీలేవని వివరించారు. ఈగ్రాంటులో సగం మాత్రమే కేంద్రం భరిస్తుందని, ఇంతవరకు ఇది చెల్లింపబడలేదని అన్నారు.

అసిటేట్ ఫైబర్స్ ఉత్పత్తికి ఒకకర్మాగారాన్ని నెలకొల్పే సందర్భంలో సాంకేతిక సహకారం నిమిత్తం బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సులలోని కొన్ని సంస్థలతో విశాఖపట్టణంలోని హిందూస్థాన్ పాలిమర్స్ లిమిటెడ్ సంస్థ ఇదివరకే సంప్రదించడం చేసుకనివున్నదని ముఖ్యమంత్రి తెలిపారు. ఇంకా ఇలా వివరించారు.

"రు 218 లక్షల విలువకు యంత్రాలను, భాగాలను; దిగుమతి చేసుకోవడానికి భారత ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ సంస్థ మొత్తం నాటా మూలధనం రు 6½ కోట్లు. ఇందులో రు 25 లక్షల విలువ గలవారుగు అమ్మడానికి ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధిసంస్థ అంగీకరించింది. ఫ్యాక్టరీస్థలం పద్ధ ప్రాథమిక నిర్మాణపుపనులు సాగుతున్నాయి. ఈ ఫ్యాక్టరీకి లైసెన్సు 1961 లో మంజూరయింది. 1962 లోపే ఉత్పత్తి ప్రారంభం కావలసివున్నది. కాని ఎప్పటికప్పుడు గడువు పొడిగింపబడుతూ వచ్చింది. ఇలా పొడిగింపకపోతే మనరాష్ట్రానికి పారిశ్రామికాభివృద్ధి దెబ్బ తగులుతుంది. ఏమీగా ఇక్కడ ఫ్యాక్టరీ రంగ వెనకొస్తున్న, లైసెన్సుదారు ఫ్యాక్టరీస్థాపనకు యదార్థంగానున్న కృషి చేస్తున్నారా, లేదా అన్నసంగతి బాగా పరిశీలించవలసి ఈ పొడిగింపు మంజూరు అవుతున్నది."

శ్రీ రాజగోపాలనాయుడు ప్రశ్నకు సమాధానమిస్తూ గుంటూరులోని ప్రభుత్వ సిరామిక్ ఫ్యాక్టరీలో 1961-62 లో పిర్యాకెట్ ఇన్సులేటర్స్ తయారైనవని అయితే వాటిపై లోపం చేలా వస్తున్నదనీ ఇక ఉత్పత్తి నిలుపుదల చేయడమైనదనీ పెద్ద ప్రశ్నకు జవాబు ఇచ్చారు. ఇదివరకే పరిశీలనకు పంపించడం జరిగిందని తెలిపారు. ఇంకా ఇలా వివరించారు.

"ఇప్పుడు గూడూరు స్కూలు ఉత్పత్తి అయిన ఇన్సులేటర్లు ఇతర ఫ్యాక్టరీలవి

నవంబరు 23 న రోంనుంచి టైరోకు ప్రయాణమయిన విమానం రోం విమానాశ్రయ సమీపాన ప్రేలిపోయి కాలిపోయింది. నల్లనిపొగ చాలా ఎత్తుకులేచింది. ఈ విమానం ట్రాన్స్-వరల్డ్ ఎయిర్‌లైనర్ సంస్థది.

కాంగో సమస్యను భద్రతా మండలికి నివేదించే సూచన

ఆఫ్రికా సమైక్యతా సంస్థ ప్రత్యేక సంఘం సమ్మతికోసం నిరీక్షణ

సమితి కార్యాలయం, నవంబర్ 28: ఆఫ్రికా సమైక్యతాసంస్థ ప్రత్యేకసంఘం సమ్మతిస్తే కాంగో పరిస్థితిని భద్రతా మండలిముందు వుంచటానికి సమితిలోని ఆఫ్రికా దేశాల బృందం రాత్రి నిశ్చయించింది.

భద్రతామండలిముందుకు ఈ విషయాన్ని తీసుకుపోవటానికి అంగీకరించవలసిందిగా ఆ సంఘానికి ఈ బృందం సిఫార్సు చేసిందనీ, జవాబుకోసం ఎదురుచూస్తోందనీ బృందం అధ్యక్షుడు నైజీరియా ప్రతినిధి అజెబో అన్నారు.

సమితిలో కాంగో ప్రతినిధి పీటర్ ఎంబాలీ రాత్రి సమావేశానంతరంకూడా, ఈ సమస్యను మండలిముందు ఉంచటంలో అర్థం లేదనే తమ ప్రభుత్వం అభిప్రాయమన్నారు.

స్టాన్లీవిల్‌లో పారాట్రూపర్లను దించినందుకు అమెరికా బెల్జియంలను విమర్శించే హక్కు ఎవ్వరికీ, ముఖ్యంగా ఆల్జీరియా, సమైక్య అరబ్బు రిపబ్లిక్కు, చైనాలకు, ఎంతమాత్రంలేదని కాంగో ప్రధాని శోంబే ప్రకటించారు.

కాంగోలో సంఘటనలు యావదాఫ్రికాకూ 'గొప్ప పరాజయం' వంటివనీ, అవి ఎవ్వరికీ తృప్తినివ్వవనీ సమితిలో బ్రిటన్ ప్రతినిధి లార్డ్ కారడన్ అన్నారు.

పారాట్రూపర్ల ఉపసంహారం

ఇరిట్లా వుండగా స్టాన్లీవిల్‌కూ, స్టాన్లీవిల్‌కూ పారాట్రూపర్లను పంపిన పని అయిపోయిందనీ మంగళవారంలోగా వారు తిరిగిబెల్జియం చేరుతారనీ ఆ దేశపు విదేశాంగ కార్యాలయ ప్రతినిధి ఒకరు అన్నారు.

ప్రధాని థీయోఫెస్త్రేకూడా కాంగోలో రక్షణచర్య కొలదిగంటలలో పూర్తికావాలనీ, కారుణ్యదృష్టితో తలపెట్టిన రక్షణతప్ప ఈ చర్యకు మరో లక్ష్యంలేదనీ లోకానికి చాపేందుకు వీలుగా ఈపని జరగాలనీ ఆయన అన్నారు.

స్టాన్లీవిల్‌లో విప్లవకారుల ఎదురుదాడి ఫలితంగా పోరాటం కొనసాగుతూవేవుంది. అక్కడినుంచి కాంగోనదిని దాటి ఎడమగట్టుకు వచ్చినవారికి తెల్లవారి శరీరాలు 28 కనిపించాయట. వలుగురుపిల్లలూ, ఇద్దరు పురుషులూ, ఇద్దరుస్త్రీలూ ప్రాణాలతో వున్నారు.

స్టాన్లీవిల్. స్టాలవ్ రెండుచోట్లా భంగ శవారంనాటికుంచీ నిహతులైన తెల్లవాళ్లు 80 పై చిలుకు అని తెలిసింది.

ఇటీవలి సంఘటనలవల్ల కాంగోలోపూర్తిగా కొత్తపరిస్థితి ఏర్పడిందని కెన్యాప్రధాని డోమోకెన్యాటా: ఆఫ్రికా సమైక్యతాసంస్థ తాటాకు ప్రత్యేక సంఘానికి తెలియజేసారు.

కెన్యా, ఇథియోపియా, ఘనా, నైజీరియా, గినీ, కామెరూన్, సోమాలియా, సమైక్య అరబ్బు రిపబ్లిక్కు, ఎగువ ఓల్టా, టునీసియా సభ్యులుగాగల ఈ సంఘం ప్రత్యేక సమావేశం నిన్న ప్రారంభమైంది. ఈ సంఘాధ్యక్షుడయిన కెన్యాటా సెప్టెంబరులోవుండిన పరిస్థితి తారుమారు అయిపోయిందనీ, సంఘానికి అప్పగించిన పనికి చాలా విఘాతం కలిగిందనీ అన్నారు.

శోంబే ప్రభుత్వానికి ప్రాతికూల్యం ప్రబలం అవుతుందనీ, ఏమైనా ఆ ప్రతికూలవర్గాలకుకూడా స్థానం వుండేటట్లు విస్తృత ప్రాతిపదికపై ప్రభుత్వం ఏర్పడటానికిగాను కృషిచేయాలనీ, అట్లాది సాధ్యమైనప్పుడే కాంగో ప్రజలకు మోక్షమనీ శ్రీ కెన్యాటా అన్నారు.

భద్రతామండలికి ఈ మాసం అధ్యక్షుడయిన అమెరికా ప్రతినిధి అడలాయ్ స్టీవెన్సన్ ప్రతినిధి హోదాలో అధ్యక్షునికి (తనకు తానే) ఒక బాబు వ్రాస్తూ పాలస్‌లో బెల్జియం పారాట్రూపర్ల చర్యను సమర్థించారు. వారా పని చేయకపోతే ఇంకా చాలా ప్రాణాలకు ముప్పు వాటిల్లేదని ఆయన అన్నారు.

కైరోలో నిన్న ఆఫ్రికన్ విద్యార్థులు అమెరికా రాయబారి కార్యాలయంమీద దాడిజరిపి కెనెడీ గ్రంథాలయాన్ని తగులబెట్టినందుకు అమెరికా రాయబారి కార్యాలయాధికారులు సమైక్య అరబ్బు రిపబ్లిక్కు ప్రభుత్వానికి అధికారిక తెలియజేశారు. కాంగోలో అమెరికా చర్యకు నిరసనగా జరిగిన ఈ ఆందోళనలో 27000 పుస్తకాలు బుగ్గిఅయిపోయాయట.

పుష్పము మీ అదృష్టం చెప్పగలదు

మీభవిష్యత్తు లో ఏమి జరుగబోవునదిన్నీ, మీసరియైన వృత్తిని గురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపై మీకు ఇష్టమగు ఒక పుష్పం పేరున్నూ, మీరు వ్రాయుతేదీ, వేళ వివరములున్నూ, సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసివంపండి. జ్యోతిషశాస్త్రములోని రహస్యగణితము మూలంగా మేము గుణించి, మీరు పంపిన వ్రాసినతేదీ లగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము, ఏ వృత్తిపోరములో మీకు జయముకలుగుతుందో ఉద్యోగం విషయంలో మంచిపెద్దలు, మార్పులు, ఆరోగ్యవిషయం పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీ సుఖం, సంతానం, నిధినిక్షేపములు, లాటరీ, ఆకస్మిక ద్రవ్యలాభం మొదలగువానిగురించి స్పష్టంగా మాసవారీగా వ్రాసి రు. 1.25 న.పై.లకు మాత్రము వి.పి.గానంపగలం. (వి.పి.ఖర్చులు ప్రత్యేకం). దుష్టగ్రహములేవైనా ఉన్నయెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మాపూర్వపైన వంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా లేనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

PT. DEV DUTT SHASTRI, RAJ JYOTHISHI (A.P.) P.B. 86, JULLUNDUR CITY.

జడ్గును అశ్రద్ధ చేయవద్దు

ఆధారపడదగింది

బి.ఐ. కాఫ్ సిరప్

అనుమానరహితంగా సత్వర నివారిణి

- బాధను మాన్పుతుంది.
- గుండె నాళాల్లో కవమును సడలిస్తుంది.
- శ్వాసను సులభపడుస్తుంది.
- ఈ మందు ఇతర వ్యాధులకు దారితీయదు.

బెంగాల్ ఇమ్యూనిటీవారి వస్తువు.

పెద్ద రేవుల అభివృద్ధి

300 కోట్లవరకు ఖర్చు పెట్టనున్నట్టు షా వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 27: హల్దియా, కరీదీప్, మంగళూరు, మార్మగోవా, మద్రాసు, విశాఖపట్నం రేవుల అభివృద్ధికి రు 250 కోట్లనుండి రు 300 కోట్లవరకు ఖర్చు పెట్టనున్నట్టు వాణిజ్యమంత్రి శ్రీ మనూభాయ్ షా నిన్న ఇక్కడ లేస మంత్రిత్వశాఖ తాలూకు పార్లమెంటు ఇష్టాగోష్ఠి సలహా సంప్రతింపుల సంఘంలో తెలియచేశారు.

1970 నాటికి భారత్ 3 కోట్ల 70 లక్షల టన్నుల పైచిలుకు ముడిఇనుము ఎగుమతి చేయటానికి వీలుగా ఈ రేవులను అభివృద్ధి పరుస్తున్నారు.

లోహాలు, ఖనిజ వ్యాపారసంస్థ అధ్యక్షుడు శ్రీ గోవింద్ నారాయణ్ అధ్యక్షులుగా ఒక ఉన్నతస్థాయి సంఘం, 1970 నాటికి ఈ ముడిఇనుము ఎగుమతి లక్ష్యాన్ని సాధించటానికిగాను రేవుల అభివృద్ధిని, రైల్వేల అభివృద్ధిని సమన్వయపరిచే సమస్యను పరిశీలిస్తుందని శ్రీ షా తెలియచేశారు.

ఈ రేవుల అభివృద్ధికి అవసరమైన విదేశీ ద్రవ్యం సుమారు రు 60 కోట్లనుండి రు 70 కోట్లవరకు ఉంటుందని మంత్రి చెప్పారు.

కాలపరీక్షకు నిల్చిన రష్యా-భారత్ మైత్రి

మాస్కోలో గ్రోమికో వివరణ

మాస్కో, నవంబరు 28: భారత దేశం పట్ల రష్యా అనుసరిస్తున్న మైత్రి విధానం కాలంపెట్టిన పరీక్ష ధాటికి నిలబడిందని, చెక్కుచెదరకుండా నిలబడగల్గిందని రష్యా విదేశాంగమంత్రి శ్రీ గ్రోమికో నిన్నరాత్రి యిక్కడ ఉద్ఘాటించారు.

భారత విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్ సింగ్ గౌరవార్థం శ్రీ గ్రోమికో విందు చేశారు. ఆ సందర్భంలో మాట్లాడుతూ శ్రీ గ్రోమికో ఉభయదేశాల మైత్రి సదా పెరుగుతూ వుండాలనీ, ప్రపంచ శాంతి ప్రయోజనం దృష్ట్యా అది దృఢతరం కావాలనీ, అది ఈ రెండు దేశాలకు మాత్రమే కాకుండా యావత్తు ప్రపంచానికి ప్రయోజనకరంగా ఉంటుందనీ అన్నారు.

శ్రీ గ్రోమికో టోస్టుకు జవాబిస్తూ శ్రీ స్వరణ్ సింగ్ ఉభయదేశాల మైత్రి గట్టి పునాదులపై నిర్మింపబడిందనే విషయంలో తాము శ్రీ గ్రోమికోతో పూర్తిగా ఏకీభవిస్తున్నామని చెప్పారు. "మన చెలిమి మన పారస్పరిక ప్రయోజనాలకు, ప్రపంచ శాంతి ప్రయోజనాలకు ఉభయదేశాల ప్రజలు సన్నిహితసహకారంతో పనిచేయాలనే ఉమ్మడి అకాంక్షను ప్రతిబింబిస్తున్నది" అని శ్రీ స్వరణ్ సింగ్ అన్నారు.

విందుకు హాజరైనవారిలో భారతరాయబారి శ్రీ టి. ఎన్. కౌల్, రష్యామంత్రివర్గం ఉపాధ్యక్షుడు శ్రీ డెనిస్కిట్స్, తొలి ఉపవిదేశాంగమంత్రి శ్రీ క్రుజెట్స్కీ, ఉపవిదేశాంగ మంత్రి శ్రీ లపిన్ ప్రభృతులు ఉన్నారు.

భారతపరిశ్రమలకు రష్యా విపులంగా చేసిన సహాయాన్ని శ్రీ స్వరణ్‌సింగ్ మెచ్చుకున్నారు.

తర్వాత ఆయన 'ఉభయ ప్రభుత్వాలు, ప్రజలమధ్య శాశ్వతమైత్రికి, రష్యానాయకులకు' 'టోస్టు చెప్పారు.

శ్రీ స్వరణ్ సింగ్ నేడు రాత్రి ఉపాధ్యక్షుడు శ్రీ కన్‌బెర్జిన్‌ను కలుసుకుంటారు—అధ్యక్షుడు శ్రీ మికోయాన్ మాస్కోలో లేరు—ఆయన శ్రీ గ్రోమికోసుకూడా కలుసుకుంటారు.

తృతీయ ప్రణాళిక వేతనపు స్కేళ్లు

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో అమలుకై పరిశీలన

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్నం, నవంబరు 28: శ్రీ వేంకటేశ్వర, ఉస్మానియా విశ్వవిద్యాలయాలలో తృతీయ ప్రణాళిక వేతనపుస్కేళ్లు, కరువుభత్యాల అమలును పరిశీలించి, నివేదికను సమర్పించే నిమిత్తము ఆంధ్ర విశ్వవిద్యాలయం సిండికేటు విశ్వవిద్యాలయం డిప్యూటీ రిజిస్ట్రార్‌ను నియమించింది.

ఆ రెండు విశ్వవిద్యాలయాల్లో యిస్తున్న వేతనపుస్కేళ్లు, కరువుభత్యాలతో సమానమైన వేతనపుస్కేళ్లను, కరువుభత్యాలను ఆంధ్ర విశ్వవిద్యాలయంలోకూడా ప్రవేశపెట్టడానికి గల సాధ్యాసాధ్యాలను తెలుసుకునే దృష్ట్యా, వైస్-ఛాన్సలర్ డా॥ ఎ. ఎల్. నారాయణ సూచనపై డిప్యూటీ రిజిస్ట్రార్‌ను పై విధమైన పరిశీలనకు నియమించనట్లు తెలుస్తున్నది.

వచ్చే సిండికేట్ సమావేశంలో, డిప్యూటీ రిజిస్ట్రార్ సమర్పించే నివేదిక వుంచబడుతుంది.

తృతీయ ప్రణాళిక వేతనపుస్కేళ్లను, కరువుభత్యాలను అమలు జరుపవలసిందిగా అధ్యాపకుల సంఘంవారు విశ్వవిద్యాలయం సిండికేట్‌కు, వైస్‌ఛాన్సలర్ సెక్రటరీకి విజ్ఞప్తి చేసివున్నారు.

విశ్వవిద్యాలయం సిండికేట్ డిశంబరులో సమావేశమవుతుంది.

'తిరుపతి పార్లమెంట్ స్థానాన్ని జనరల్ సీటుగా మార్చాలి'

ప్రభుత్వ ప్రతిపాదనకు ఆక్షేపణ: నియోజకవర్గ నిర్ణయ సంఘం హామీ

(స్వకీయ విలేఖరి)

తిరుపతి, నవంబరు 25: తిరుపతి పార్లమెంటు నియోజవర్గం స్థానాన్ని 'జనరల్ సీటు'గా మార్చాలని, ఈ నియోజకవర్గానికి చిత్తూరు జిల్లా పీలేరు, వాయల్పాడు నియోజకవర్గాలను చేర్చాలని చేసిన విజ్ఞప్తిని సానుకూలంగా పరిశీలిస్తామని—నియోజకవర్గ నిర్ణయసంఘం సభ్యులు హామీ ఇచ్చారు.

రాయలసీమ, నెల్లూరు జిల్లాల పార్లమెంటు, శాసనసభ నియోజకవర్గాల నిర్ణయంలో విజ్ఞప్తులను, ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలించే నిమిత్తము నియోజకవర్గ నిర్ణయసంఘం జస్టిస్ జె. ఎల్. కపూర్ అధ్యక్షతన ఇక్కడ సమావేశమైనది.

ఈ సమావేశంలో జస్టిస్ సి. సి. సిన్హా, శ్రీ కె. వి. సుందరం (సభ్యులు), శ్రీ యుతులు పి. ఎస్. సుబ్రహ్మణ్యన్ (కార్యదర్శి), బి. రాజగోపాలరావు, మాదల నారాయణస్వామి, వెంకటాంటి వెంకటసుబ్బయ్య, రామేశ్వరరావు, లయ్యపరెడ్డి, గుంటూరు భావనయ్య, కె. వి. నారాయణ రెడ్డి, భాల్దుం శ్రీరామమూర్తి, జంగం వెంకటరావు (ఆసోసియేటెడ్ సభ్యులు) గార్లు పాల్గొన్నారు.

నెల్లూరు జిల్లాలో వెంకటగిరి, సర్వేపల్లి, దర్శి, కందుకూరు, గూడూరు అసెంబ్లీ నియోజకవర్గాలనుండి, చిత్తూరు జిల్లాలోని తిరుపతి, పీలేరు, వాయల్పాడు, తవణంపల్లి, చిత్తూరు నియోజకవర్గాలనుండి ప్రజలు అధికారులు నియోజకవర్గ నిర్ణయ సంఘానికి విజ్ఞప్తులు సమర్పించారు.

సౌకర్యార్థం ఒక నియోజక వర్గంనుండి కొన్నిగ్రామాలను తొలగించి మరొక నియోజకవర్గానికి చేర్చాలనిమాత్రం సూచించబడినది. అంతకు మించి పెద్ద మార్పేమీ సూచించబడలేదు.

గత ఎన్నికల్లో రిజర్వుడు సీటు చేయబడిన వెంకటగిరి నియోజకవర్గం స్థానాన్ని 'జనరల్ సీటు'గా ప్రకటించాలని ఆ నియోజకవర్గంలోని పంచాయతీ అధ్యక్షులందరూ నూ: ప్రజలు నియోజకవర్గ నిర్ణయసంఘాన్ని కోరారు. ఇలాగే గత ఎన్నికలలో 'రిజర్వుడు సీటు'గా చేయబడిన తిరుపతి పార్లమెంటు స్థానాన్ని జనరల్ సీటుగా మార్చాలని కోరడమైనది. నెల్లూరుజిల్లాలోని సూళ్లూరుపేట, వెంకటగిరి అసెంబ్లీ నియోజకవర్గాలను తిరుపతి పార్లమెంటు సీటుకు చేర్చాలన్న రాష్ట్రప్రభుత్వ ప్రతిపాదనకు ఆక్షేపణ తెల్పడమైనది. తిరుపతి పార్లమెంటు స్థానానికి పీలేరు, వాయల్పాడు నియోజకవర్గాలను చేర్చాలని సూచించారు. తిరుపతి అఖిల భారత స్థాయిలోని యాత్రాక్షేత్రము గనుక, విద్య, వైజ్ఞానిక కేంద్రము గనుక, దీని అభివృద్ధి ప్రాముఖ్యతకు తగినట్లుగా ఉన్నత విద్యావంతుడైన, సంస్కారి అయిన వారికి ప్రాతినిధ్యమివ్వడం అవసరమని ప్రతినిధులు నొక్కివక్కాణించారు. నియోజకవర్గ నిర్ణయ సంఘ సభ్యులు ప్రతినిధుల వాదనకు చాలా సంతసించారు. ప్రతినిధుల వాదనతో అంగీకరిస్తూ, వారి విజ్ఞప్తిని సానుకూలంగా పరిశీలిస్తామని నియోజకవర్గ నిర్ణయ సంఘ సభ్యులు హామీ యిచ్చారు.

ఆ తరువాత, పై విజ్ఞప్తుల విషయంలో నిర్ణయాలు చేయడానికై నియోజకవర్గ నిర్ణయ సంఘం రహస్యంగా సమావేశమైనారు.

ఫాక్టరీలలో చౌకదుకాణాలు

శాసనం చేయనున్నట్లు సంజీవయ్య ప్రకటన

న్యూఢిల్లీ, నవం 27: నాలుగువందలు అంతకుమించి కార్మికులు పనిచేసే పారిశ్రామిక సంస్థల్లో సహకార అంగళ్లు, చవక దుకాణాలూ విరివిగా పెట్టేటట్లు చేయటానికి శాసనం తీసుకురావాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు కేంద్ర కార్మికమంత్రి దామోదరం సంజీవయ్య నేడిక్కడ చెప్పారు.

శ్రీ సంజీవయ్య 'స్టేట్స్‌మన్' సిబ్బంది సంఘం 16 వ వార్షిక మహాసభలో ప్రారంభోపన్యాసంచేశారు. ఆసందర్భంలోనే మాట్లాడుతూ పత్రికలలోని రచయితలేకర సిబ్బందికి తాత్కాలిక సహాయం గురించి వేతన నిర్ణాయక సంఘంచేసే సిఫార్సులను ప్రభుత్వం శీఘ్రంగా శీఘ్రంగా పరిశీలిస్తుందని శ్రీ సంజీవయ్య అన్నారు.

బోనస్ కమీషన్ సిఫార్సులను ప్రభుత్వం ఆమోదించినరీతిగా అమలు జరపటానికి శాసనం త్వరలోనే వస్తుందనీ, ఆ బిల్లును ముందు డిసెంబరు 9 న జరిగే త్రిసభ్యస్థాయి సంఘంముందు వుంచుతారనీ ఆయన అన్నారు. బోనస్సు విషయంలో ప్రస్తుతం ఉద్యోగులకు వున్న ప్రయోజనాలకు భంగం కలగకుండా బిల్లులో ఏర్పాటు వుంటుందనికూడా అన్నారు.

నిరాయుధీకరణంపై మంతనాలు

చైనా లేకుండా ఫలించవు: బ్రిటిష్ ప్రధాని వైఖరి

లండన్, నవంబరు 27: చైనా పాల్గొనకుండా జరిగే నిరాయుధీకరణ సమాలోచనలు సత్ఫలదాయనులు కాజాలవని బ్రిటిష్ ప్రధాని శ్రీ విల్సన్ నిన్న కామన్సుసభలో ప్రశ్నోత్తరాల సమయంలో వివరం చేశారు.

అయితే చైనాలేకుండా ఈ మంతనాలను ప్రారంభం చేయవచ్చుగాని, అని ముందుకు నడవవు అన్నారు.

నిరాయుధీకరణం విషయిమై జనీవా మంతనాలలో పాల్గొంటానని చైనా తమకు ఎటువంటి హామీ ఇవ్వలేదనికూడా శ్రీ విల్సన్ ఈ సందర్భంలో తెలియజేశారు.

నాగాప్రజల భవిష్యత్

రె. స్కాట్ సూచన

కలకత్తా, నవం 28: నాగాలాండ్ ప్రజల భవిష్యత్‌కు సంబంధించిన సర్వవిషయాల పరిశీలనకు అన్నివర్గాల ప్రజలకు ప్రాతినిధ్యము వుండే ఉన్నతస్థాయి సంఘమును ఏర్పాటుచేయాలనే సూచనను నాగాలాండ్ శాంతిబృందంలో ఒక సభ్యుడైన రెవరెండ్ మైకేల్‌స్కాట్ నేడు పునరుద్ఘాటించారు.

ఆహార నేరాలపై తక్షణ విచారణలు

బెంగాల్‌లో మేజస్ట్రేట్లు అందరికీ అధికారాలు

కలకత్తా, నవంబరు 27: ఆహార పదార్థాలు, తదితర అత్యవసర వస్తువుల అమ్మకానికి సంబంధించిన నేరాలను తక్షణం విచారించే ప్రత్యేకాధికారాలను బెంగాల్‌లో మేజస్ట్రేట్లందరికీ ఇవ్వజేసినట్లు ముఖ్యమంత్రి పి. సి. సేన్ చెప్పారు.

గత 5 నెలల్లో ఈ రాష్ట్రంలో రక్షణ నిబంధనల క్రింద, అధిక లాభాల నిరోధక చట్టంక్రింద కొందరుమంది పెద్ద వ్యాపారస్థులతో సహా 2 వేల పై చిలుకు మందిని అరెస్టు చేయడమయిందనీ, ఇందుమీద ధరల పెరుగుదల కొంత అదుపులో పడ్డదనీ ముఖ్యమంత్రి శ్రీ విజలింగప్ప నిన్న ఇక్కడ చెప్పారు. (స్వ. వి.)

శరావతి ప్రాజెక్టు ప్రారంభోత్సవం

బెంగుళూరు, నవంబరు 28: శరావతి జలవిద్యుత్ ప్రాజెక్టుకు జనవరి మధ్యలో ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ప్రారంభోత్సవం జరుపుతారని, డిశంబరులో మాత్రం కాదని, జనవరి 18 నుండి ప్రధాన మంత్రి మైసూరులో మూడురోజులు వుంటారని ముఖ్యమంత్రి శ్రీ విజలింగప్ప నిన్న ఇక్కడ చెప్పారు. (స్వ. వి.)

మైరైన్ ఇంజనీర్లకు విస్తృతమైన శిక్షణ

అవసరమని ఖోస్లా ఉద్ఘాటన: భారత విభాగం సమావేశానికి ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, నవంబరు 27: భారత్ నవీన యుద్ధనౌకలను సంపాదించుకోవటంతో, నౌకా నిర్మాణం, నౌకా పరిశ్రమల కార్యక్రమాన్ని త్వరితగతిని సాగిస్తూ ఉండటంతో ఇటీవలి సంవత్సరాలలో మెరైన్ ఇంజనీర్ల బాధ్యతలు విపరీతంగా పెరిగిపోయాయని ఒరిస్సాగవర్నరు డాక్టర్ ఏ. ఎన్. ఖోస్లా నేడిక్కడ ఉద్ఘాటించారు.

మైరైన్ ఇంజనీర్ల సంస్థ భారత విభాగపు సమావేశానికి ప్రారంభోత్సవం జరుపుతూ డాక్టర్ ఖోస్లా మెరైన్ ఇంజనీర్ల దివ్య శిక్షణ మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, న్యూక్లియర్ ఇంజనీరింగు రంగాలన్నింటికి సంబంధించి ఉండాలని అన్నారు.

మెరైన్ ఇంజనీరింగులోపాటు ఇంజనీరింగు విద్యార్థులూ విస్తృత ప్రాతిపదికపై నిలబడాలనీ, శాస్త్ర పురోగమనం సాంకేతికశాస్త్ర పురోగమనాలకు అనుగుణంగా పునర్వ్యవస్థీకరింపబడాలనీ ఆయన సూచించారు.

మెరైన్ ఇంజనీరింగు అంతర్జాతీయమైనదనీ, ఇందులో ఒకే ప్రమాణాన్ని, ఒకే సాంకేతికపద్ధతులను అనుసరిస్తారనీ ఆయన చెప్పారు. అందువల్ల ఈ ఇంజనీరింగులోని అభివృద్ధికి విధిగాకాకుండా దేశదేశాలు వారు కలసి కృషి చేయటం అవసరమని ఆయన అన్నారు.

కోలేజిలో ప్రతి రోజూ చురుకుగా ఉండడం ముఖ్యం....

టినోపాల్ అదనపు తెల్లదనం యిస్తుంది

తెల్ల బట్టలు మరింత అందంగా ఉంటాయి

చాలా చురుకైన పిల్ల. కాలేజికి గర్వకారణం. బాగా చదువుతుంది. చక్కగా తయారవుతుంది. ధగధగ మెరిసే తెల్లబట్టలు ప్రతిరోజూ ధరిస్తుంది—అందరి తెల్లబట్టలకంటే తెల్లటివి! కారణం?—టినోపాల్!

ఆ ఖరున రూడించేటప్పుడు మీ తెల్ల బట్టలకు కొద్ది టినోపాల్ కలిపితే—చీరలు, ఫ్రాక్‌లు, చొక్కాలు, లాగులు, దుప్పట్లు—అన్నిటికీ ఎంతో అద్భుతమైన వ్యత్యాసం కలుగుతుంది. అయితే దీనికయ్యే ఖర్చు ఎంత? బట్టకి బక్కపైసా కూడా కాదు. అందమైన తెల్లబట్టలకోసం ప్రతిరోజూ టినోపాల్ వాడండి—చురుకైనవాళ్ళు ప్రతిచోటా ఎన్నిక చేసేది దీన్నే. టినోపాల్ నూలు బట్టలకైనా, మరేబట్టలకైనా ఏవిధమైన హానీ చెయ్యదు. ఎందుకంటే యిది ఆధునిక సైంటిఫిక్ పద్ధతిలో తెల్లబట్టలకు అదనపు తెల్లదనం యిస్తుంది.

టినోపాల్. జె.ఆర్. గైయిగి ఎస్.ఎ. బాల్, స్విట్జర్లాండ్‌వారి రిజిస్టరు చేయబడిన ట్రేడ్‌మార్కు.

సుహృద్ గైయిగి లిమిటెడ్, పి. ఒ. బాక్స్ 865 బొంబాయి-1, బి.ఆర్.

Shilpi SGT. 122 Tel.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor: S. Sambhu Prasad. Phone: Madras: 29766, 29767 & 21747; Hyderabad: 42703.